ప్రజాశక్తి

మంగళవారం 31 డిసెంబర్ 2024 8 పేజీలు



గుంటూరు



పల్నాడు

ఆశ నిరాశల



- రైతులకు తప్పని ఇబ్బందులు
- రాజకీయంగా పెనుమార్పులు
- కూటమి ప్రభుత్వంపై గంపెడాశలు
- ప్రజల ఆకాంక్షలకు దూరంగా పాలన

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

గడచిన ఏడాది కాలంలో జిల్లాలో పెనుమార్పులు సంభవించాయి. సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి ఘోరపరాజయం పాలైంది. కూటమి ఘన విజయం సాధించింది. ఈ ప్రభుత్వంపై ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నా గత ఏడు నెలలకాలంలో అందుకు అనుగుణంగా పాలన లేదని ప్రజల్లో కొంత అసంతృప్తి పెరుగుతోంది. టిడిపి కూటమి అధికారంలోకి వస్తే అమలు చేస్తామన్న పథకాలు ఇంకా పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాలేదు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఒక్కొకరికి నెలకు రూ.1500, ఉచిత బస్సు, 50 ఏళ్ళు దాటిన ఎస్‌సి, ఎస్‌టి, బిసిలకు పింఛన్లు, ఉద్యోగులకు మెరుగైన జీతాలతో పాటు కూటమి పార్టీలు ఎన్నికల ముందు విడుదల చేసిన సూపర్ 6, మేనిఫెస్టో అమలుకు ఇంత వరకు కార్యచరణ లేకపోవడంపై ప్రజలు కూటమి ప్రభుత్వ పాలనపై పెదవి విరుస్తున్నారు.



ఉచిత ఇసుక ఇంకా పూర్తిస్థాయిలో సఫలీకృతం కాలేదు. మెగా డిఎస్‌సి నోటిఫికేషన్ కోసం ఉమ్మడి జిల్లాలో వేలాది మంది నిరుద్యోగులు ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ఊసేలేదు. కొత్తగా రేషన్ కార్డులు, నూతన పింఛన్ల జారీపై దరఖాస్తుల స్వీకరణకు ఉత్తర్వులు లేవు. 2023 డిసెంబరు తరువాత కొత్త కార్డులు, పింఛన్లకు దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ నిలిచిపోయింది. తరువాత ఎన్నికలు రావడం, కొత్త ప్రభుత్వం ఏర్పడిన తరువాత రేషన్ కార్డులు, పింఛన్లపై ఇంత వరకు ఎటువంటి మార్గదర్శకాలు విడుదల కాలేదు. గతంలో రేషన్ కార్డుల కోసం గతేడాడి డిసెంబరు వరకు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హత కలిగిన వారికి నంబర్లు కూడా కేటాయించారు. కానీ ఆ తరువాత ప్రభుత్వం నుంచి ఎటువంటి ఆదేశాలు లేకపోవడంతో కార్డుల జారీ ప్రక్రియ నిలిచిపోయింది. గత ప్రభుత్వ హయాంలో రేషన్ కార్డులకు దరఖాస్తులు చేసుకున్న వారు ఉమ్మడి జిల్లాలో 40 వేల మందికి సమాధానం లేదు. గత డిసెంబరు నుంచి ఇప్పటి వరకు ఏడాది కాలంలో నూతనంగా వివాహం చేసుకున్న వారు, ఒంటరి మహిళలు, ఇతర తరగతుల వారు కార్డుల కోసం దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం లేక ప్రభుత్వ ఆదేశాల కోసం ఎదురుచూస్తున్నారు. గతేడాది రేషన్ కార్డులు లేకపోవడం వల్ల నూతనంగా పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం కూడా లేకుండా పోయింది. కార్డుల్లో మార్పులు, చేర్పులకు కూడా అవకాశం లేదు. 60 ఏళ్ళ దాటిన వృద్ధులు, ప్రమాదాల్లో వైకల్యానికి గురైన వారు పెద్ద సంఖ్యలో పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకునేందుకు ఎదురు చూస్తున్నారు. గత

▶ 2లో



మాట్లాడుతున్న రాజీవ్ రంజన్ మిశ్రా

వర్గీకరణపై అభిప్రాయసేకరణ

- ఏకసభ్య కమిషన్ వద్దకు భారీగా తరలి వచ్చిన నేతలు
- అధికారులతో సమీక్ష, వినతుల స్వీకరణ
- ఉపకులాల వారీగా సమగ్ర వివరాలు ఇవ్వాలని జిల్లా అధికారులను కోరిన కమిషన్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

షెడ్యూల్ కులాల వర్గీకరణపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్ ఛైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా సోమవారం కలెక్టరేట్‌లోని వివిధ కుల సంఘాల నాయకుల నుండి అభిప్రాయాలు, వినతులు స్వీకరించారు. తొలుత జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, ఎస్‌పి సతీష్ కుమార్, జాయింట్ కలెక్టర్ ఎ.భార్గవ్‌తేజ, నగర కమిషనర్ పి.శ్రీనివాసులు, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహాతో కలసి జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు షెడ్యూల్ కులాల వర్గీకరణపై ప్రభుత్వం ఏక సభ్య కమిషన్‌ను ఏర్పాటు చేసిందన్నారు. జిల్లాలో షెడ్యూల్ కులాల్లోని ఉప కులాల వారీగా సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్యా స్థితిగతులపై శాఖల వారీగా అధికారులు సమగ్ర వివరాలను కచ్చితమైన అంకెలతో అందించాలన్నారు. షెడ్యూల్ కులాల్లోని ఉప కులాల వారీగా స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల్లోని ఉద్యోగులు, పాఠశాల, కళాశాల, ఉన్నత విద్యను అభ్యసిస్తున్న వారు, సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిపొందిన వారు, స్వయం సహాయక సంఘాల్లో, ప్రభుత్వ పథకాల ద్వారా పరిశ్రమలు ఏర్పాటు చేసిన వారు, సంక్షేమ పథకాల ద్వారా బ్యాంకుల ద్వారా రుణాలు పొందిన వారి వివరాలు సమగ్రంగా అందించాలని చెప్పారు. అధికారులు అందించిన వివరాలను పూర్తి స్థాయిలో

▶ 2లో

సిఎం పర్యటనకు 1120 మందితో భద్రత 2లో

ఎమ్మెల్సీ ఓటర్ల తుది జాబితా విడుదల

- నియోజకవర్గంలో 3.46 లక్షల మంది ఓటర్లు
- గత ఎన్నికల కంటే 95 వేలు పెరుగుదల

ప్రజాశక్తి-గుంటూరు

ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గానికి మార్చిలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల తుది జాబితా సోమవారం విడుదలైంది. దీంతో ఎన్నికల ప్రక్రియలో ఒక కీలక ఘట్టం ముగిసింది. అభ్యర్థులు ఇక తుది జాబితా ఆధారంగా ప్రచారం ముమ్మరం చేయనున్నారు. నియోజకవర్గ పరిధిలోని ఆరు జిల్లాల్లో 3,46,529 మంది ఓటర్లున్నారు. డిసెంబర్ 9వ తేదీ వరకూ వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి తుది జాబితా విడుదల చేశారు. ఈ జాబితా ఆధారంగానే ఎన్నికల్లో ఓటు హక్కు కల్పిస్తారు. గత ఎన్నికల్లో 2.50 లక్షల మంది ఓటర్లు ఉండగా ఈసారి దాదాపు 95 వేల మంది ఓటర్లు

▶ 2లో

అమిత్‌షాను బర్తరఫ్ చేయాలి

అంబేద్కర్‌పై వ్యాఖ్యలకు నిరసనగా వామపక్షాలు ఆందోళన

ప్రజాశక్తి-గుంటూరు, పల్నాడు జిల్లా

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌ను పార్లమెంట్ సాక్షిగా అవమానించిన కేంద్ర హోం మంత్రి అమిత్‌షాను పదవి నుండి బర్తరఫ్ చేయాలని వామపక్ష పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. అమిత్‌షా వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో గుంటూరు, పల్నాడు జిల్లాల్లో సోమవారం నిరసనలు చేపట్టారు. ఇందులో భాగంగా గుంటూరులోని లాడ్జి సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. సిపిఎం నగర కార్యదర్శి కె.నళినీకాంత్ అధ్యక్షతన జరిగిన నిరసనలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజి, సిపిఐ (ఎంఎల్) నాయకులు విష్ణు, ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి వెంకటేశ్వరరావు, సిపిఐ (ఎంఎల్) జిల్లా నాయకులు యు.నాగేశ్వరరావు, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి నరసింహారావు, సిపిఐ (ఎంఎల్) ప్రజాపోరు జిల్లా కార్యదర్శి పి.కోటేశ్వరరావు తదితరులు మాట్లాడారు. ప్రపంచ మేధావిగా పేరుగాంచి, అణగారిన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించిన అంబేద్కర్‌ను బిజెపి అవమానించిందన్నారు. రాజ్యాంగ పదవిలో ఉండి రాజ్యాంగ నిర్మాతనే అవమానించటం దేశానికి మాయని మచ్చన్నారు. రాజ్యాంగం పట్ల, రాజ్యాంగ విలువల పట్ల బిజెపికి

▶ 2లో



గుంటూరు, నరసరావుపేటలో నిరసన తెలుపుతున్న వామపక్షాలు



పరిహారం కోసం దారి మూత

శ్రీ సిమెంట్ ఫ్యాక్టరీ మార్గంలో మహిళ ధర్నా

ప్రజాశక్తి - దాచేపల్లి

తమకు పరిహారం ఇవ్వకుండా తమ పొలంలో నుండి సిమెంట్ ఫ్యాక్టరీ లారీలు వెళ్లడానికి వీల్లేదని మహిళా రైతు ఆందోళన చేపట్టారు. దాచేపల్లి మండలం పెదగార్లపాడు సమీపంలోని శ్రీ సిమెంట్ ఫ్యాక్టరీ దారిలోని పొలం వద్ద బైఠాయించారు. దీనిపై వివరాల ప్రకారం.. సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మాణ సమయంలో గ్రామంలోని రైతుల పొలాల నుండి వెళ్లేందుకు రోడ్డు ఏర్పాటు చేయాలని సిమెంట్ యాజమాన్యం నిర్ణయించింది. ఆ సమయంలో అదే గ్రామానికి చెందిన కామిశెట్టి ఆంజనేయులు 1.75 ఎకరాలను కొనుగోలు చేసి అడ్వాన్స్‌గా కొంత

▶ 2లో







సిఎం పర్యటనకు 1120 మందితో భద్రత

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : నరసరావుపేట మండలం యలమంద గ్రామానికి సిఎం చంద్రబాబు మంగళవారం రానున్న నేపథ్యంలో బందోబస్తు ఏర్పాట్లపై పల్నాడు జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు, పోలీసు అధికారులు, సిబ్బందితో గుంటూరు రేంజి ఐజి సర్వశ్రేష్ట త్రిపాఠి సోమవారం సమీక్షించారు. గ్రామంలోని కోదండ రామాలయం పక్కన కళ్యాణ మండపంలో పోలీసులతో ఆయన సమావేశమై మాట్లాడుతూ బందోబస్తు విధుల్లో అడిషనల్ ఎస్పీ, డీఎస్పీ, సిఐలు, ఎస్ఐలు, ఎఎస్ఐ/హెచ్‌సి, పిసిలు, ఉమెన్ పిసి, ఉమెన్ హోం గార్డ్, హోంగార్డులు, ఎఆర్/స్పెషల్ ఫోర్స్‌తో కలిపి సుమారు 1120 మందితో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. వీవీఐపీలు, వీఐపీలు సంచరించే హెలిప్యాడ్, పెన్షన్ పంపిణీలో భాగంగా పింఛను తీసుకునే లబ్ధిదారుల ఇళ్ల వద్ద, కోదండ రామాలయం వద్ద, సభా ప్రాంగణం, కోటప్పకొండ రహదారి వెంబడి బందోబస్తు విధులు కేటాయించిన సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఎవరికీ అసౌకర్యం కలగనివ్వొద్దని, అవాంఛనీయ ఘటనకు తావివ్వొద్దని చెప్పారు. ఇబ్బందులేమైనా తలెత్తితే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తేవాలన్నారు. విధుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం హెలిప్యాడ్ నుండి సభా వేదిక వద్ద వరకు కాన్వాయ్ ట్రైల్‌రన్ నిర్వహించారు.

అమిత్‌షాను బర్తరఫ్ చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

చిత్తశుద్ధి లేదని విమర్శించారు. అమిత్‌షా వ్యాఖ్యలను ఖండించాల్సిన ప్రధాని మోడీ కూడా అమిత్‌షాను సమర్థించటం అన్యాయన్నారు. మనువాద రాజ్యాంగాన్ని అమలు చేయాలని ఆర్ఎస్ఎస్ కుట్రలో భాగంగానే దేశ రాజ్యాంగాన్ని బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని, అందులో భాగంగానే రాజ్యాంగ నిర్మాతను అవమానించారని మండిపడ్డారు. అమిత్‌షా తక్షణమే క్షమాపణ చెప్పి, పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య, లౌకిక వాదులు అందరూ అమిత్‌షా వ్యాఖ్యలను ఖండించాలని కోరారు. తొలుత వాపమక్ష పార్టీల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు వి.రాధాకృష్ణమూర్తి, కోటా మాల్యాద్రి, సిపిఎం నాయకులు ఎం.ఎ.చిష్టీ, కె.శ్రీనివాసరావు, జి.రమణ పాల్గొన్నారు.

పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని గాంధీ పార్కు నుండి గడియారస్తంభం సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహం వరకు వామపక్ష ఐక్యవేదిక ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి సిపిఎం 1వ పట్టణ కార్యదర్శి షేక్ సిలార్ మసూద్ అధ్యక్షత వహించగా పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు అజయ్‌కుమార్ మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణకు నిలయమైన పార్లమెంటులో కేంద్ర మంత్రి అమిత్ షా వ్యంగపూరితమైన వ్యాఖ్యలు దారుణమన్నారు. వర్ణ, కుల వ్యవస్థను వ్యతిరేకించటమే కాకుండా మనుధర్మ శాస్త్రాన్ని బహిరంగంగా దహనం చేసిన తొలి భారతీయుడు అంబేద్కర్ అని గుర్తు చేశారు. భారత రాజ్యాంగం 75 వ వార్షికోత్సవం జరుపుకుంటున్న తరుణంలో అంబేద్కర్‌పై మాటల దాడి అంటే రాజ్యాంగంపై దాడి అని చెప్పారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎ.మారుతీ వరప్రసాద్, ఎంసిపిఐయు నాయకులు రెడ్ బాషా, కె.ఎన్.పి.ఎస్ రాష్ట్ర కార్యదర్శి కె.కృష్ణ, పిడిఎం నాయకులు వై.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచంలోనే ప్రశంసలు పొందిన భారత రాజ్యాంగాన్ని, ప్రజాస్వామిక వ్యవస్థను కాపాడుకోవాలన్నారు. మత సామరస్యతను కాంక్షించిన గాంధీజీనే అంతం చేసిన వారికి రాజ్యాంగం, స్వేచ్ఛ, సమానత్వం పట్ల గౌరవం ఎలా ఉంటుందని ఆశించలేమన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏపూరి గోపాలరావు, ఎస్.ఆంజనేయులు నాయక్, నాయకులు డి.శివకుమారి, జి.మల్లీశ్వరి, ఎం.ఆంజనేయులు, కె.ఆంజనేయులు, సయ్యద్ రబ్బాని, ఖాసీం, సిపిఐ నాయకులు వి.వెంకట్, యు.రంగయ్య, సత్యనారాయణరాజు, పిడిఎం నాయకులు ఎస్.రామారావు, జి.రామకృష్ణ, ముస్లిమ్ మైనారిటీ నాయకులు షేక్ జిలానీ మాలిక్ పాల్గొన్నారు.

ఆశ నిరాశల 2024

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం నిర్వాకం వల్లే తాము విద్యుత్ ఛార్జీలు పెంచుతున్నామని కూటమి ప్రభుత్వం కూడా అదనపుభారం మోపుతోంది. వినియోగం కంటే అదనపు భారం అధికంగా ఉంటోంది.

రైతులకు తప్పని ఆటుపోట్లు

ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఈఏడాది రైతులకు అనేక ఇబ్బందులు ఎదురయ్యారు. గత నాలుగేళ్లుగా మిర్చికి భారీగా ధరలు లభించగా ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటివరకు ధరల తగ్గుతూ వస్తున్నాయి. ఈ ఏడాది ఆగస్టు 31, సెప్టెంబరు ఒకటో తేదీన కురిసిన అతి భారీ వర్షాల వల్ల తీవ్ర నష్టం జరిగింది. రైతులకు, పంటలకు కోలుకోలేని దెబ్బతగిలింది. అధికారికంగా 43 వేల ఎకరాల్లో నష్టం జరిగినట్టు నమోదు చేసినా అనధికారికంగా 80 వేల ఎకరాల్లో నష్టం జరిగింది. అయితే 43 వేల ఎకరాలకు చెందిన రైతులకే పరిహారం దక్కింది. ఉమ్మడి గుంటూరు జిల్లాల్లో పత్తిరైతుల ఈ ఏడాది ఆదిలోనే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం క్వింటాళ్‌కు రూ.7521 మద్ధతు ధర ప్రకటించినా రూ.6 వేల దాటి కొనేవారు లేరు. కొనుగోలు కేంద్రాల ప్రారంభంపై సిసిఐ ఆంక్షలను సాకుగా చూపి దళారులు పెద్ద ఎత్తున రంగ ప్రవేశం చేశారు.ఉమ్మడి జిల్లాలో ఏటా 4.50 లక్షల ఎకరాల్లో పత్తి సాగు విస్తీర్ణం ఉండేది. ఈ ఏడాది ఈవిస్తీర్ణం గణనీయంగా పడిపోయింది. గుంటూరు జిల్లాలో 53,500, పల్నాడు జిల్లాలో 1.65 లక్షల ఎకరాల్లో, బాపట్ల జిల్లా పరిధిలో ఐదు వేల ఎకరాల్లోనే సాగు చేశారు. మొత్తంగా 2,23,500 ఎకరాల్లోనే సాగు చేశారు. సహజంగా విస్తీర్ణం తగ్గి ఉత్పత్తులు కూడా తగ్గినప్పుడు ధరలు పెరగాలి. కానీ ఈ ఏడాది ఆదిలోనే ధరలు బాగా తగ్గించారు. వరి సాగు చేసిన రైతులకు మద్ధతు ధర లభించడం లేదు. దీంతో ఎక్కువ మంది రైతులు పొలాల్లో కుప్పలు వేసుకుంటున్నారు.

ఘోరపరాజయం-అపూర్వ విజయం

ఉమ్మడి గుంటూరు జిల్లాలో 2024 సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి ఘన విజయం సాధించింది. 17 అసెంబ్లీ స్థానాలు, మూడు పార్లమెంటు స్థానాల్లో వైసిపి తుడిచి పెట్టుకుపోయింది. భారీ ఓట్ల తేడాతో వైసిపి అభ్యర్థులంతా మూకుమ్మడిగా ఓడిపోయారు. పోటీచేసిన 16 అసెంబ్లీ, మూడు పార్లమెంటు స్థానాల్లో టిడిపి గెలిచింది. తెనాలిలో జనసేన విజయం సాధించింది. చాలా కాలం తరువాత టిడిపి పూర్తిస్థాయిలో పట్టు సాధించింది. టిడిపి కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత జిల్లాలో మంత్రులుగా నారా లోకేష్, నాదెండ్ల మనోహర్, అనగాని సత్యప్రసాద్ ప్రమాణ స్వీకారం చేశారు. వినుకొండ ఎమ్మెల్యే జివి.ఆంజనేయులు చీఫ్‌విప్ పదవి పొందారు. మండలిలో చీఫ్ విప్‌గా ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ నియమితులయ్యారు. 45 ఏళ్ల జిల్లాకు కేంద్ర మంత్రి వర్గంలో స్థానం లభించింది. గుంటూరు ఎంపి పెమ్మసాని చంద్రశేఖర్ గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్లశాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. జిల్లాకు చెందిన పలువురు నేతలకు కార్పొరేషన్ పదవులు దక్కాయి. అయితే ఇంకా అనేక మంది సీనియర్లు పదవుల కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. తెనాలిలో పోటీ చేసే అవకాశం కోల్పోయిన మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ పట్టభద్రుల నియోజకవర్గం నుంచి ఎమ్మెల్సీగా పోటీ చేయనున్నారు.



అమరావతి అభివృద్ధికి పెద్దపీట

రాజధాని అమరావతికి పూర్వవైభవం వచ్చింది. 2015-19 మధ్య జరిగిన అభివృద్ధి పనులు వైసిపి ప్రభుత్వం రాగానే ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. దీంతో అమరావతి రైతులు రోడెక్కారు. తిరిగి కూటమి ప్రభుత్వం రాగానే అమరావతిలో నిలిచిపోయిన అభివృద్ధి పనులు పునర్ధరణ చేశారు. అలాగే మాస్టర్‌ప్లాన్ ప్రకారం కూడా కొత్తగా దాదాపు రూ.24 వేల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారు. ఈ మేరకు త్వరలో టెండర్లు ఖరారు కానున్నాయి. మూడేళ్లలో పూర్తిస్థాయి రాజధానిని నిర్మించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. అయితే జనసాంద్రత పెరుగుదలకు ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదన్న విమర్శలు లేకపోలేదు.

పాలనా పరంగా సమూల మార్పులు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పాలనపరంగా అనేక మార్పులు వచ్చాయి. మూడు జిల్లాలకు కలెక్టర్లు, ఎస్పిలు, జెసిలను కొత్తవారిని నియమించారు. జిల్లాస్థాయిలో కూడా పలువురు అధికారులను బదిలీ చేసి కొత్తవారిని నియమించారు. అయితే ఇంకా ఇప్పటికీ దాదాపు 30 నుంచి 40 శాఖల్లో జిల్లా స్థాయి అధికారులు గత నాలుగు ఏళ్లుగా కొనసాగుతున్న వారు ఉన్నారు. వచ్చే ఏడాది జనవరి తరువాత తిరిగి అన్ని శాఖల్లో కొత్త అధికారులు వచ్చే అవకాశం ఉంది.

పరిహారం కోసం దారి మూత

(మొదటి పేజీ తరువాయి)

డబ్బునూ ఇచ్చారు. ఆ తర్వాత పొలంలో మిరప సాగు చేసుకున్న సమయంలో వారికి చెప్పకుండానే సిమెంట్ ఫ్యాక్టరీ వారు పొలంలో రోడ్డు వేశారు. ఇది వివాదం కావడంతో గ్రామ పెద్దలు, అధికారుల సమక్షంలో బాధితులకు పంట నష్ట పరిహారాన్ని ఫ్యాక్టరీ యాజమాన్యం చెల్లించింది. అయితే రెండేళ్లు పూర్తయినా పొలాన్ని ఇప్పటికీ రిజిస్ట్రేషన్ చేయించుకోకుండా, నష్టపరిహారం ఇవ్వకుండా ఫ్యాక్టరీ యాజమాన్యం కాలయాపన చేస్తోందని ఆంజనేయులు భార్య అయిన మహిళ రైతు లక్ష్మమ్మ ఆందోళన చేపట్టారు. తన పొలంలో నుండి వాహనాలు వెళ్లడానికి వీల్లేదని బైఠాయించారు. ఇది తెలిసిన పోలీసులు, ఫ్యాక్టరీ యాజమాన్యం అక్కడికి వచ్చారు. అయితే తన వద్ద కోర్టు ఆర్డర్ ఉందని, న్యాయం జరిగే వరకూ ఆందోళన చేస్తానని మహిళ చెప్పడంతో వారు చేసేదేమీ లేక వెనుదిరిగారు. దీంతో సిమెంట్ ఫ్యాక్టరీ వాహనాలను మరో గ్రామం నుండి మళ్లించారు.

ఎమ్మెల్సీ ఓటర్ల తుది జాబితా విడుదల

(మొదటి పేజీ తరువాయి)

పెరిగారు. వీరిలో పురుష ఓటర్లు 2,06,176 మంది, మహిళా ఓటర్లు 1,40,307 మంది, ఇతరులు 46 మంది ఉన్నారు. వీరికి ఆరు జిల్లాల్లో 416 పోలింగ్ కేంద్రాలను గుర్తించారు. అత్యధికంగా గుంటూరు జిల్లాలో 107613 మంది ఓటర్లు ఉన్నారు.

జిల్లాల వారీగా ఓటర్ల వివరాలు...

జిల్లా	పోలింగ్ కేంద్రాలు	పు	స్త్రీ	ఇతరులు	మొత్తం
ఏలూరు	20	9858	6218	1	16077
కృష్ణా	76	35378	27807	5	63190
ఎన్‌టిఆర్	101	45540	32685	13	78238
గుంటూరు	118	62277	45318	18	107613
బాపట్ల	28	15292	9150	5	24447
పల్నాడు	73	37831	19129	4	56964
మొత్తం	416	206176	140307	46	346529

గోవా సిఎంను కలిసిన కెబిఆర్



ప్రజాశక్తి - మంగళగిరి: గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్‌ను రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు కొమ్మారెడ్డి బ్రహ్మానందరెడ్డి గోవాలోని ముఖ్యమంత్రి కార్యాలయంలో సోమవారం కలిశారు. వారిరువురు మధ్య కొద్దిసేపు దేశ, రాష్ట్ర పరిస్థితులపై ముచ్చటించారు. ఈ సందర్భంగా బ్రహ్మానందరెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

యుటిఎఫ్ కేలండర్ ఆవిష్కరణ



ప్రజాశక్తి - ప్రత్తిపాడు : యుటిఎఫ్ 2025 కేలండర్, పాకెట్ డైరీని ఎంఇఒ రమాదేవి సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కళాధర్, ప్రత్తిపాడు మండల ప్రధాన కార్యదర్శి జి.రవికుమార్, నాయకులు జి.చంద్రశేఖర్‌రెడ్డి, ప్రేమ్‌కుమార్, పి.వెంకటేశ్వరరావు, కె.వెంకట నారాయణ, టి.వినోద, జి.ప్రమిళ, శ్రీకుమారి, జె.భారతి పాల్గొన్నారు.

వర్గీకరణపై అభిప్రాయసేకరణ

(మొదటి పేజీ తరువాయి)

అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదికిస్తామని చెప్పారు. షెడ్యూల్ కులాల్లో అతి తక్కువ శాతం వున్న ఇతర ఉప కులాల వారికి షెడ్యూల్ కుల ధ్రువీకరణ పత్రాలు జారీకి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో షెడ్యూల్ కులాలకు సంబంధించి వివరాలను పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా కలెక్టర్ వివరించారు. ఇదిలా ఉండగా కమిషన్‌కు వివిధ సంఘాలు మొత్తంగా 124 అర్జీలిచ్చి తమ అభిప్రాయాలను తెలిపాయి. తొలుత ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్, లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యారావు, డొక్కా మాణిక్య వరప్రసాద్, మందకృష్ణ మాదిగ వినతులు అందించి తమ అభిప్రాయలు చెప్పారు. బుడగ జంగాలు, మాలదాసులు వారి వృత్తుల వేషదారణలో వచ్చి తమకు ఎటువంటి గుర్తింపు లేదని వివరించారు.

ఎస్‌సి వర్గీకరణ అనివార్యం : డొక్కా



ఎస్సీ వర్గీకరణ న్యాయబద్ధమని మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ అన్నారు. ఎస్.ఆర్.శంకరన్ సమావేశపు మందిరంలో ఏక సభ్య కమిషన్‌కు పలు సంఘాలతో కలిసి ఆయన వినతి పత్రాన్ని అందించారు. మాదిగలకు రిజర్వేషన్‌లో తక్కువ శాతం పొందుతున్నారని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని పార్టీలూ వర్గీకరణ విషయంలో ఏకాభిప్రాయంతో ఉన్నాయన్నారు. మొదటే లోకూర్ కమిషన్ సహా అన్ని రాష్ట్రాల్లోని సామాజిక, ఆర్థిక అధ్యయనాలు నివేదికలు... వర్గీకరణ ద్వారానే జనాభా ప్రాతిపదికన అందరికీ సమాన ఫలాలు దక్కుతాయని తేటతెల్లం చేశాయని చెప్పారు. మాదిగలకు న్యాయం చేయడానికి మాలలందరూ పెద్ద మనసుతో సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర విభజన అనంతరం మాలల నేతృత్వంలో మాదిగలు పని చేయడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. వినతిపత్రాలు అందించిన వారిలో పినపాటి మోహన్‌రావు, అత్తోట జోసెఫ్, బాలస్వామి, సౌపాటి రమేష్, కె.సంజీవ్, ఏపీపీలు సునీల్, సుకుమార్, కట్టెపోగు ఉదయభాస్కర్, బిజెపి నాయకులు దర్శనపు శ్రీనివాస్, కొండముది భగవాన్‌దాస్, నేషనల్ ధోబీ సంఘ్ అధ్యక్షులు అన్నవరపు నాగమల్లేశ్వరరావు తదితరులున్నారు.

వర్గీకరణకు వ్యతిరేకంగా ర్యాలీ



ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ మాల మహానాడు జాతీయ అధ్యక్షులు గోళ్ల అరుణ్ కుమార్, రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా జాన్‌పాల్ ఆధ్వర్యంలో భారీర్యాలీగా వచ్చి కమిషన్‌కు వినతులు అందించారు. అందరూ కలిసి ఉండటానికి రిజర్వేషన్ల శాతాన్ని పెంచాలని కోరారు. వర్గీకరణ కంటే రిజర్వేషన్ల పెంపు సహేతుకం అని ఐడియా అధ్యక్షులు రాజసుందర్‌బాబు అన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి పలు సంఘాల నుంచి వినతులు అందించిన వారిలో ప్రొఫెసర్ సిహెచ్. శ్రీనివాస్, రేగులగడ్డ వాసు, అంబటి అనిల్‌కుమార్, సోమి ఉదయ్, బేతపూడి నరసింహదాసు, పులి ప్రభుదాస్ మాదిగ, దారా సాంబయ్య, వంగూరి కిషోర్, బుల్లా రాజారావు, కొర్రపాటి సురేష్, ఈమని చంద్రశేఖర్, అన్నవరపు కిషోర్, జాలాది రూబేను, వి.వి.భాస్కర్, మంచాల జోసఫ్, స్టాలిన్, గుర్రం రామారావు, బి.సురేంద్రబాబు, ఎం.సాంబశివరావు, సిహెచ్ పేరయ్య, సోమశేఖర్ ఉన్నారు.



వీజె డిగ్రీ కళాశాలలో జాబ్‌మేళా

252 మంది ఎంపిక

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి గణపతినగర్ లోని వీజె డిగ్రీ కళాశాల లోఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కల్పన, సీడాట్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన జాబ్ మేళాలో 12 కంపెనీలు పాల్గొన్నాయి. 770 మంది నమోదు చేసుకోగా, వారిలో 252 మంది వివిధ కంపెనీలలో రూ.15 వేల నుండి రూ. 30 వేలతో ఉపాధి పొందడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో విజె డిగ్రీ కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ ప్రెగడ రాజశేఖర్, ఎంప్లాయిమెంట్ ఆఫీసు నుంచి జేఈవో కె.రమాదేవి, వైపీ మల్లేశ్వరి, డీఎస్‌డీవో కె.సంజీవరావు, డీపీవో పి.ఈశ్వర్, సీడం మేనేజర్ శివ ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.ఉద్యోగార్దులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఫ్రెషర్స్ కి జాబ్ మేళా ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. డిగ్రీ పూర్తయ్యాక ఒకటి రెండేళ్లు ఉద్యోగాన్వేషణలో ఉన్న యువతీయువకులు ఏ కంపెనీలో చేరాలన్నా సాధారణంగా ఉద్యోగ అనుభవం అడుగుతారని వారు పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో ఇటువంటి జాబ్ మేళాలో ఉద్యోగాలకు ఎంపికైన వారు వేతనాలు గురించి ఆలోచించకుండా చేరినట్టయితే ఎక్స్‌పీరియన్స్ వస్తుందని, తద్వారా భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగడానికి సోపానాలుగా ఉంటుందని వివరించారు. జాబ్ మేళా కార్యక్రమంలో వీజే డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నాదెళ్ల శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఐఎంఎ అభివృద్ధికి డాక్టర్ నరేంద్రరెడ్డి సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-గుంటూరు

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అభివద్ధికి, గుర్తింపు తీసుకువచ్చేందుకు డాక్టర్ నరేంద్ర రెడ్డి అందించిన సేవలు అభినందనీయమని ఐఎంఎ జాతీయ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ ఆర్.వి.అశోకన్, డాక్టర్ అనిల్‌కుమార్ జె నాయక్ అన్నారు. ఐఎంఎ జాతీయ ఉత్తమ కార్యదర్శిగా సీనియర్ జాయింట్ రిప్లేస్మెంట్ సర్జన్, సాయి భాస్కర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ అధినేత డాక్టర్ బూసిరెడ్డి నరేంద్రరెడ్డి అవార్డు అందుకున్నారు. 2023-2024 సంవత్సరానికి గాను గుంటూరు బ్రాంచ్‌ను అన్ని విభాగాలలో ఉత్తమ పనితీరు కనపరిచేలా తీర్చిదిద్దినందుకు డాక్టర్ నరేంద్రరెడ్డికి ఈ అవార్డు దక్కింది. హైదరాబాదులో రెండ్రోజులపాటు జరిగిన ఐఎంఎ జాతీయ సమావేశాల్లో భాగంగా శనివారం రాత్రి అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎంఎ నేతలు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా డాక్టర్ బూసిరెడ్డి అనేక కార్యక్రమాలను చేపట్టి గుంటూరు బ్రాంచ్‌కు జాతీయస్థాయిలో గుర్తింపు తీసుకువచ్చారని అన్నారు.



డాక్టర్ నరేంద్రరెడ్డికి అవార్డు అందచేస్తున్న ఐఎంఎ నేతలు

గుంటూరు బ్రాంచ్ చరిత్రలో నిలిచిపోయేలా డాక్టర్స్ దివాళి సెలబ్రేషన్స్, ఇఫ్తార్ విందు, ఆర్ జి కర్ నిరసన కార్యక్రమాలను తనదైన శైలిలో నిర్వహించారని గుర్తుచేశారు. విజయవాడలో జరిగిన కని విని ఎరుగని వరద బీభత్సం సమయంలో నరేంద్రరెడ్డి నేతత్వంలోని గుంటూరు బ్రాంచ్ అందించిన ఆర్థిక, మౌలిక సేవలు ఒక మైలురాయిగా నిలిచిపోతాయన్నారు. డాక్టర్ నరేంద్ర రెడ్డి మాట్లాడుతూ ఐఎంఎ సభ్యులందరి సహకారంతో గుంటూరు బ్రాంచ్‌కు జాతీయస్థాయిలో గుర్తింపు తీసుకురావడంజరిగిందని సహకరించిన ప్రతి ఒక్కరికి సందర్భంగాఆయన కృతజ్ఞతలు తెలిపారు.

పన్ను బకాయిల వసూళ్లు వేగవంతం చేయాలి : కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో ఆస్తి, ఖాళీ స్థల, నీటి కుళాయి, మీటర్ల బకాయిల వసూళ్లకు చర్యలు వేగవంతం చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు రెవెన్యూ అధికారులను ఆదేశించారు. సోమవారం కమిషనర్ చాంబర్‌లో అదనపు కమిషనర్, డిప్యూటీ కమిషనర్, రెవెన్యూ అధికారులు, ఇన్‌స్పెక్టర్లతో ఆస్తి, ఖాళీ స్థల పన్ను, నీటి మీటర్ల చార్జీల వసూళ్ల వేగవంతంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కమిషనర్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ల వారీగా పన్నుల వసూళ్లపై సమీక్షించి, వసూళ్లు లక్ష్యానికి తగిన విధంగా లేవని, రాబోయే రెండు రోజుల్లో వార్డు సచివాలయాల వారీగా అడ్మిన్ కార్యదర్శులు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు పన్ను వసూళ్లకు ప్రత్యేక యాక్షన్ ప్లాన్ సిద్దం చేసుకోవాలన్నారు. పన్ను వసూళ్లలో నిర్లిప్తత సరికాదని, పురోగతి లేకుంటే చర్యలు తప్పవన్నారు. నగరంలో త్రాగునీటి సరఫరాకి నగరపాలక సంస్థ నిధులు అధిక మొత్తంలో ఖర్చు చేస్తుందని, కానీ నీటిపన్ను, నీటి మీటర్ల పన్ను వసూళ్లలో చాలా వెనుకబాటు ఉందన్నారు.కావున బకాయిల వసూళ్లపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. సమావేశంలో అదనపు కమిషనర్ సిహెచ్.ఓబులేసు, డిప్యూటీ కమిషనర్ టి.వెంకటకష్ణయ్య, రెవెన్యూ అధికారులు బాలాజీ బాష, రెహ్మాన్, సాదిక్ భాష, రవి కిరణ్ రెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

ఎస్సీ కులగణన జాబితాపై సవరణలకు నేటితో ఆఖరు..

ఎస్సీ కులగణన జాబితాలో సవరణలకు మంగళవారం (31వతేదీ) ఆఖరిరోజు అని గుంటూరు నగరపాలక కమిషనర్ పులి శ్రీనివాసులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో పూర్తి అయిన కుల గణన జాబితాలను ఈనెల 26న నగరంలోని 206 వార్డు సచివాలయాల నోటీసు బోర్డుల్లో ప్రదర్శించామన్నారు. నగర ప్రజలు సర్వే రిపోర్టులోని తమ వివరాలు సరిగా ఉన్నాయో, లేదో చెక్ చేసుకోవచ్చని తెలిపారు. పేర్లు లేదా సబ్ కేటగిరి వివరాలు తప్పుగా ఉన్నా లేదా ఏమైనా అభ్యంతరాలు ఉన్నా మంగళవారం (31వ తేదీ) సాయంత్రం 5 గంటలలోపు స్థానిక సచివాలయంలో అడ్మిన్ కార్యదర్శి, విఆర్ఓలకు లిఖిత పూర్వకంగా అర్జీలు అందించవచ్చని తెలిపారు. ఆర్జీలను క్షేత్ర స్థాయిలో విచారించి, విచారణ మేరకు తుది జాబితాలో నమోదు చేస్తామని పేర్కొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు

హౌసింగ్ లేఅవుట్లలో ఇళ్ల నిర్మాణాలను ప్రతివారం నిర్దేశించిన లక్ష్యాలను ఖచ్చితంగా అధిగమించే విధంగా హౌసింగ్ అధికారులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లాకలెక్టర్ నాగలక్ష్మి అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాట్లాడుతూ జిల్లాలో హౌసింగ్ లేఅవుట్లలో ఇళ్ల నిర్మాణాల పురోగతిపై ప్రతి వారం యంపీడీఓ, హౌసింగ్ అధికారులు సచివాలయ ఉద్యోగులతో లేఅవుట్ల వారీగా సమీక్ష నిర్వహించి, అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. రూఫ్‌లెవల్ పూర్తి అయిన ఇళ్ల లబ్దిదారులకు స్వయం సహాయక సంఘాల ద్వారా బ్యాంక్ లింకేజ్ ఋణాలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో సక్షమ్ ద్వారా మంజూరు చేసిన త్రాగునీరు సరఫరా , మరుగుదొడ్ల నిర్మాణాలు సంక్రాంతి నాటికి పూర్తి పూర్తి చేయాలన్నారు. అలాగే పోషణ్ వాటికల ఏర్పాటు పూర్తిచేసి వినియోగంలోకి తేవాలన్నారు. బ్యాంక్ అకౌంటుకు ఈకేవైసీ అనుసంధానం, సచివాలయ ఉద్యోగుల ఆన్‌లైన్ హాజరు, ఎంఎస్ఎంఇ ఎంటంప్రెన్యూర్ సర్వే సమీక్షించి పలు సూచనలు చేశారు. సంక్రాంతి నాటికి రోడ్ల మరమ్మత్తులు పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో హౌసింగ్ పీడీ ప్రసాదు, సిపిఓ శేషశ్రీ , ఐసీడీఎస్ పీడీ ఉమాదేవి , డీఆర్డీఏ పీడీ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జిఎంసి గ్రీవెన్స్‌కు 57 అర్జీలు

ప్రజాశక్తి-గుంటూరు : గుంటూరు నగరంలో స్థానిక సమస్యల పరిష్కారం కోసం నగరపాలకసంస్థలో చేపట్టే డయల్ యువర్ కమిషనర్, గ్రీవెన్స్‌లో ప్రజలుఇస్తున్న అర్జీలు రీఓపెన్ కాకుండా సమగ్రంగా పరిశీలించి, శాశ్వతపరిష్కారానికి చర్యలు తీసుకోవాలని గుంటూరు నగరపాలక సంస్థ అదనపుకమిషనర్ చల్లా ఓబులేసు అన్నారు. సోమవారం జిఎంసి ప్రధాన కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, గ్రీవెన్స్ నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. తొలుత డయల్‌యువర్ కమిషనర్ ద్వారా 23 అర్జీలు స్వీకరించారు. తర్వాత కౌన్సిల్ సమావేశ మందిరంలో గ్రీవెన్స్ నిర్వహించి ప్రజల నుండి నేరుగా అర్జీలు స్వీకరించారు. వివిధ విభాగాలకు సంబంధించిన 34 అర్జీలను స్వీకరించి, వాటిని పరిష్కారానికి విభాగాధికారులకు అందచేశారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ టి. వెంకట కృష్ణయ్య, ఎంహెచ్ఓ డాక్టర్ రవిబాబు, డిసిపి సూరజ్‌కుమార్, మేనేజర్ బాలాజీబాష పాల్గొన్నారు.

పిజిఆర్ఎస్‌లో 11 అర్జీలు

ప్రజాశక్తి - తెనాలి రూరల్ : ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించారు. తమ సమస్యలపై వినతులు సమర్పించడానికి వచ్చినవారి నుంచి తెనాలి సబ్ కలెక్టర్ వి సంజన సింహ అర్జీలు స్వీకరించారు. మున్సిపల్ సమస్యలు 02, పోలీసు శాఖ 01, రెవెన్యూ పరమమైన సమస్యలు 05, పంచాయతీ 02, పంచాయతీ రాజ్ 01, ఎడ్యుకేషన్ 01, విద్యుత్ 1, సివిల్ సప్లైస్ 02, మొత్తం 15 అర్జీలు స్వీకరించినట్లు సబ్ కలెక్టర్ వెల్లడించారు.


చిలకలూరిపేట


సత్తెనపల్లిలో నిరసన


అమరావతిలో..

అమిత్‌షా వ్యాఖ్యలపై వామపక్షాల నిరసన

ప్రజాశక్తి-చిలకలూరిపేట

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను అవమానపరిచిన కేంద్ర హోం మంత్రి అమిత్‌షా తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని, ప్రజలకు క్షమాపణలు చేపట్టాలని వామపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు జిల్లా వ్యాప్తంగా సోమవారం నిరసనలు చేపట్టాయి. అందులో భాగంగా స్థానిక ఎన్ఆర్‌టి సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.రాధాకృష్ణ మాట్లాడుతూ మనువాద భావజాలంతోనే మంత్రి ఆ వ్యాఖ్యలు చేశారని, మరోవైపు అమిత్‌షాను సిఎం చంద్రబాబు వెనకేసుకొ స్తున్నారని విమర్శించారు. సిపిఐ ఏరియా కార్యదర్శి టి.బాబురావు, సిపిఎం మండల కమిటీ కన్వీనర్ పి.వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు ఎం.రాధాకృష్ణ మాట్లాడుతూ అధికార దాహంతో మత విద్వేషాలను రెచ్చగొడుతూ దేశాన్ని బిజెపి నాయకులు విచ్ఛిన్నం చేస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో ఎస్.లూథర్, ఎస్.బాబు, ప్రతాప్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, గోవిందరాజులు, డి.వరహాలు, సిహెచ్.నిర్మల, సుభాని, కె.వెంకటేశ్వర్లు, బి.శ్రీనునాయక్, వి.ముత్తయ్య, పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సత్తెనపల్లి

అంబేద్కర్ పై అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు దుర్మార్గమని సిపిఎం రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు గద్దె చలమయ్య అన్నారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసనకు సిపిఎం పట్టణ కార్యదర్శి డి.విమల అధ్యక్షత వహించగా చలమయ్య మాట్లాడుతూ అన్ని సామాజిక తరగతులకు సమన్యాయం జరిగేందుకు రూపొందించిన రాజ్యాంగానికి తూట్లు పొడిచి, మనుధర్మశాస్త్రాన్ని ముందుకు తెచ్చేందుకు బిజెపి కుట్ర పన్నుతోందన్నారు. ఇంతకంటే వెనకబాటుతనం మరొకటి లేదనిన్నారు. ప్రజల సంపద మొత్తాన్ని ఆధాని లాంటి కార్పొరేట్లకు కట్టపెట్టేందుకు ప్రజల్లో దేవుడి పేరుతో అసలు విషయాల నుండి పక్కదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. ఈ మతోన్మాద భావాలను ప్రజాతంత్ర వాదులందరూ ఖండించాలన్నారు. సిపిఐ నాయకులు ఇర్మియ మాట్లాడుతూ అంబేద్కర్‌ని అవమానించడం అంటే రాజ్యాంగాన్ని, భారతదేశాన్ని అవమానించినట్లేనని అన్నారు. డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎన్.చిట్టిబాబు మాట్లాడుతూ మనుధర్మ శాస్త్రాన్ని బలోపేతం చేయాలనుకుంటే అమిత్‌షా రాజకీయ సన్యాసం తీసుకొని మలుధర్మ శాస్త్రాన్ని, హిందూ మతాన్ని బలోపేతం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కె.దుర్గారావు, ఎ.వీరబ్రహ్మం, జి.ఉమశ్రీ, జి.రజిని, జి.బాలకృష్ణ, జె.రాజ్‌కుమార్, షేక్ సైదులు, కె.నాగేశ్వరరావు పాల్గొన్నారు.


పిడుగురాళ్లలో నిరసన ప్రదర్శన చేస్తున్న వామపక్ష శ్రేణులు

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

అమిత్ షా అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా పట్టణంలోని బ్యాంక్ సెంటర్ నుండి పిల్లుట్ల రోడ్డులో అంబేద్కర్ విగ్రహం వరకు సిపిఎం, సిపిఐ, సిపిఐ (ఎంఎల్), బిసి, అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేశారు. అమిత్‌షా పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే ప్రజలకు హక్కులు వచ్చాయని, అణగారిన వర్గాలు రిజర్వేషన్ పొందుతున్నాయని చెప్పారు. రాజ్యాంగాన్ని మార్చడానికి బిజెపి కుట్రలు చేస్తోందని విమర్శించారు. ఈ సందర్భంగా మనుస్మృతిని దహనం చేశారు. సిపిఎం నాయకులు టి.శ్రీనివాసరావు, డి.భూలక్ష్మి,షేక్ హుస్సేన, ఎస్.వెంకటకృష్ణ, భాస్కర్, కోటిరెడ్డి, సైదులు, సిపిఐ నాయకులు కృష్ణా నాయక్, నాగేశ్వరరావు, సుజాత, సిపిఐ (ఎంఎల్) నాయకులు ఎన్.రాంబాబు, కృష్ణ, వెంకటస్వామి, సైదావలి, అంబేద్కర్ ప్రచార సేవా సమితి నాయకులు డి.అబ్రహం, పి.శ్యామ్, వై.సాగర్, బాజీ, నాగూర్, డి.శ్యామ్, బీసీ కులాల ఐక్యవేదిక నాయకులు డి.కొండలు, వై.వెంకటేశ్వర్లు, మహమ్మద్ నూర్‌బాష పాల్గొన్నారు.

ప్రజాశక్తి - అమరావతి

స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఆయా పార్టీల నాయకులు బి.సూరిబాబు, మొహిద్దీన్‌వలి, మురహరి, సుబ్రహ్మణ్యం, నవీన్, నాగుల్‌మీరా, చెన్నకేశవరావు, జోసఫ్, మంత్రాలు, సాంబయ్య, వేదాంతం, మధు, వెంకటేశ్వరరాజు పాల్గొన్నారు.


ర్యాంకర్లు, తల్లిదండ్రులను సత్కరిస్తున్న యాజమాన్యం, అధ్యాపకులు

ఘనంగా శ్రీ వికాస్ జూనియర్ కళాశాల 29వ వార్షికోత్సవం

ప్రజాశక్తి - దాచేపల్లి

స్థానిక నారాయణపురంలోని శ్రీవికాస్ జూనియర్ కాలేజీ 29వ వార్షికోత్సవం సోమవారం కాలేజీ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా స్థానిక వైద్యులు డాక్టర్ కర్నాటి వరలక్ష్మి, డాక్టర్ కావ్య హాజరయ్యారు. డాక్టర్ వరలక్ష్మి మాట్లాడుతూ ఇంటర్మీడియట్ రెండేళ్ల కష్టపడి మంచిమార్కులు సాధిస్తే తర్వాత చదువుకు ఈ మార్కులు ఉపయోగపడతాయని చెప్పారు. కాలేజీ నిర్వాహకులు అంబటి శ్రీనివాసరావు మాట్లాడుతూ పల్నాడు ప్రాంతంలో విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలనే లక్ష్యంతో 1996లో కాలేజీని ప్రారంభించి విజయవంతంగా కొనసాగిస్తున్నామని చెప్పారు. ప్రతి సంవత్సరం రాష్ట్ర స్థాయిలో ర్యాంకులను పొందుతూ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసిన ఏకైక కాలేజీ తమదన్నారు. ఈ ఏడాది ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను తల్లిదండ్రులను సన్మానించుకున్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఎస్‌కెఎమ్‌డి బాష, శ్రీరామచంద్రమూర్తి, నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు అలరించారు.



విధులు బహిష్కరించి న్యాయవాదుల నిరసన

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

అనంతపురం పోలీసుల అనుచిత ప్రవర్తనతో పోలీస్‌స్టేషన్‌లోనే సీనియర్ న్యాయవాది శేషాద్రి గుండెపోటుతో మరణించారు, దానికి కారకులైన పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకోని జ్యుడీషియల్ విచారణకు ఆదేశించాలని సత్తెనపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంబాల అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో సత్తెనపల్లిలోని నాలుగు కోర్టుల న్యాయవాదులు సోమవారం కోర్టు విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. న్యాయవాదుల రక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు , పిన్నమనేని పాములయ్య, సిహెచ్.చంద్రశేఖర్, పి.వెంకట కోటయ్య, ఎ.జయరాం, బిఎల్.చిన్నయ్య, డి.శ్రీనివాసరావు, కె.హనుమయ్య, కె.వెంకటేశ్వరరావు, ఆర్.గోపాలకృష్ణమూర్తి, ఎం.వెంకట చలపతిరావు, కె.హరిబాబు, ఆర్.నరసింహారావు, ఎం.వెంకటేశ్వరరావు, టి.హరనాథ్, ఎస్.వీరయ్య, ఎన్.వేణుగోపాల్, జె.శేషయ్య, డి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వేడుకల పేరుతో భంగం కగిలిస్తే చర్యలు

ప్రజాశక్తి - కారంపూడి : నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకునే వారు పోలీసుల సూచనలు పాటించాలి, ప్రమాదాలకు దూరంగా ఉంటూ ఇళ్లల్లోనే ఉత్సవాలు చేసుకోవాలని కారంపూడి సిఐ టివి శ్రీనివాస్‌రావు కోరారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ తరుపున భద్రత ఏర్పాట్లు చేశామని, నిత్యం పెట్రోలింగ్ చేస్తామని చెప్పారు. డంక్ అండ్ డ్రైవింగ్ తనిఖీలు నిర్వహిస్తామని, ప్రజలకు ఇబ్బందులకు గురిచేసినా, బహిరంగ ప్రదేశాల్లో వేడుకలను నిర్వహించినా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నియోజకవర్గాల అభివృద్ధిపై ప్రతిపాదనలివ్వండి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

జిల్లాకు సిఎం చంద్రబాబు వస్తున్న నేపథ్యంలో నియోజకవర్గాల పరిధిలో అభివృద్ధి అవసరాలు, అవకాశాలపై ప్రతిపాదనలను తెలపాలని ఎంపీ, ఎమ్మెల్యేలను జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్, జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు కోరారు. ఈ మేరకు నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో సోమవారం సమావేశం నిర్వహించారు. ప్రజా ప్రతినిధుల కోరిక మేరకు నియోజకవర్గ సమస్యలు చర్చించేందుకు సిఎం పర్యటన అనంతరం 4వ తేదీన డీఆర్సీ సమావేశం నిర్వహిస్తామని మంత్రి తెలిపారు. జిల్లాలో పర్యాటక అభివృద్ధిపై అటవీ శాఖ అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేలు కోరారు. సమావేశంలో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు, ఎమ్మెల్యేలు అరవిందబాబు శ్రీనివాసరావు, కన్నా లక్ష్మీనారాయణ, ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, ఎస్పీ కె.శ్రీనివాసరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సిఎం పర్యటనకు చురుగ్గా ఏర్పాట్లు

నరసరావుపేట మండలం యల్లమంద గ్రామంలో మంగళవారం సిఎం చంద్రబాబు పర్యటించనున్న నేపథ్యంలో ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. పింఛన్లను సిఎం పంపిణీ చేయనున్న ఇళ్ల పరిసరాల్లో ఇప్పటికే తనిఖీలు చేసి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. పింఛన్ల పంపిణీ అనంతరం కోటప్పకొండను సిఎం సందర్శిస్తారు. ఆయనతోపాటు మంత్రులు గొట్టిపాటి రవికుమార్, ఆనం రామనారాయణరెడ్డి, అనగాని సత్యప్రసాద్ పాల్గొంటారు.


సమీక్షలో మాట్లాడుతున్న మంత్రి రవికుమార్

ఉత్కంఠ భరితంగా ఫ్లోర్‌బాల్ పోటీలు



ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట పట్టణంలోని కె-రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో జరుగుతున్న జాతీయ స్థాయి ఫ్లోర్‌బాల్ ఛాంపియన్ షిప్ పోటీలు ఉత్కంఠగా సాగుతున్నాయి. రెండోరోజైన సోమవారం క్రీడలను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణిస్తూ, అటు తల్లిదండ్రులకు, ఇటు విద్యాసంస్థలకు పేరు తీసుకురావాలని, రాష్ట్ర, దేశ ప్రతిష్టలను ఇనుమడింప జేయాలని ఆకాంక్షించారు. ఇక్కడ అడుతున్నవారు అంతర్జాతీయ స్థాయి పోటీల్లోనూ రాణించాలన్నారు. జాతీయస్థాయిలో క్రీడను నిర్వహిస్తున్న కె-రిడ్జ్ స్కూల్ యాజమాన్యాన్ని అభినందించారు. ముందుగా ఆయన వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం వారితో కలిసి కాసేపు ఫ్లోర్‌బాల్ ఆడారు. అనంతరం స్కూల్ చైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఇదిలా ఉండగా పోటీల్లో భాగంగా సోమవారం అండర్-12 బాలుర విభాగంలో కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ మధ్య మ్యాచ్ డ్రా గా ముగిసింది. అండర్-12 బాలికల విభాగంలో కర్ణాటక జట్టు తమిళనాడు జట్టుపై 1-0 పాయింట్లతో విజయం సాధించింది. తమిళనాడు జట్టుపై ఆంధ్రప్రదేశ్ 1-0 పాయింట్లతో గెలుపొందింది. అండర్-17 బాలుర విభాగంలో ఆంధ్రప్రదేశ్ జట్టు తెలంగాణ జట్టుపై 1-0 పాయింట్లతో విజయం సాధించింది. కార్యక్రమంలో ఇండియన్ ఫ్లోర్ బాల్ ఫెడరేషన్ వైస్ చైర్మన్ దీపేంద్ర ఆర్య, ఫ్లోర్ బాల్ ఇండియా అబ్జర్వర్ పంకజ్, ఫెడరేషన్ జాయింట్ సెక్రటరీ ఫ్రీజో జాన్, ఎపి ఫ్లోర్ బాల్ సెక్రటరీ కె.జె జోసెఫ్, డైరెక్టర్ కోమటినేని నాసరయ్య పాల్గొన్నారు.


రెండోరోజు పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అరవిందబాబు

అమిత్‌షా వ్యాఖ్యలపై వామపక్షాల నిరసనాగ్రహం

తక్షణమే హోంమంత్రి పదవికి రాజీనామా చేసి, క్షమాపణ చెప్పాలని డిమాండ్

పార్లమెంట్‌లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ సోమవారం వామపక్షాల ఆధ్వర్యంలో గుంటూరు జిల్లాలో ని మండల కేంద్రాల్లో నిరసనలు తెలిపారు.

ప్రజాశక్తి - పెదకాకాని

పెదకాకానిలో అమిత్ షా రాజీనామా చేయాలని కోరుతూ సిపిఎం కార్యాలయం నుండి నేషనల్ హైవే సర్వీస్ రోడ్డు వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాశం రామారావు, సిఐటియు జాతీయ నాయకులు ఆర్ లక్ష్మయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌పై అవమానకరమైన, అప్రతిష్టాకరమైన వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై దేశ వ్యాపితంగా ఆగ్రహావేశాలు పెల్లుబికినా, నిరసనలు వెల్లువెత్తినా ప్రధాని నరేంద్ర మోడీ అమిత్ షాను వెనకేసుకురావడం సిగ్గుచేటన్నారు. రాజ్యాంగం పెట్టిన బిక్షతోని తుక్కు ఐరన్ అమ్ముకొనే అమిత్ షా ఈరోజు మన దేశానికి హోం మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి పదవిని అనుభవించడం జరుగుతుందన్నారు. హోంమంత్రిగా అమిత్ షా అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలు తప్పని ఒప్పుకొని దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దేశ ప్రజలు మతోన్మాద బీజేపీ ప్రభుత్వానికి రానున్న రోజుల్లో చరమగీతం పాడి ఇంటికి సాగనంపవలసిన అవసరం ఉందని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండలం కార్యదర్శి నన్నపనేని శివాజీ బురదగుంట సాంబయ్య కే సత్యనారాయణ ఆర్ వెంకటేశ్వర్లు కే రాఘవయ్య ఆముదాల నాగేశ్వరావు ఆర్ వెంకటరమణ ఎస్ వీరమ్మ గంట జానకి ఆముదాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

ప్రజాశక్తి మంగళగిరి : మంగళగిరి అంబేద్కర్ సెంటర్ సిపిఐ, సిపిఎం, సిపిఐఎంఎల్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు పాశం రామారావు, సిపిఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్, సిపిఐఎం నాయకులు కె కోటేశ్వరరావు మాట్లాడుతు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి అమిత్ షా వ్యాఖ్యలు మనువాద సిద్ధాంతాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా ఉన్నాయని అన్నారు. వెంటనే అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దేశ సమైక్యతకు, సమగ్రతకు నష్టం కలిగించే విధంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ విధానాలు ఉన్నాయని విమర్శించారు. పార్లమెంట్ సాక్షిగా అమిత్ షా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ను అవమానపరిచే విధంగా దిగజారి మాట్లాడారని అన్నారు. దేశ ప్రజలకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. హిందూ దేవాలయాలపై ప్రభుత్వ జోక్యం వద్దని, హిందువులే అధిపతులుగా ఉండాలని ప్రచారం చేస్తున్న మతోన్మాదులు చర్యలను ఖండించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు జె వ రాఘవులు, పి బాలకృష్ణ, సిపిఎం పట్టణ కార్యదర్శి వివి జవహర్లాల్, సిపిఎం మంగళగిరి మండల రూరల్ కార్యదర్శి యు దుర్గారావు, సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాలాజీ, వై కమలాకర్, పట్టణ కమిటీ సభ్యులు ఎం చలపతి రావు, ఎం నాగేశ్వరావు, తన్నీరు శ్రీరాములు, ఎం చంద్రారావు, ఆర్ వేణు, ఎస్ గణేష్, వివిధ ప్రజాసంఘాల నాయకులు బి కోటేశ్వరి, ఈ కాటమరాజు, కే నాగేశ్వ రావు, ఎస్ కోటేశ్వరరావు, ఎం రాంబాబు రాంబాబు, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, సిపిఐ పట్టణ ఇన్చార్జ్ కార్యదర్శి ఏ ప్రభాకర్, సిపిఐ నాయకులు నందం బ్రహ్మేశ్వర రావు, పి నాగేశ్వరరావు, జాలాది జాన్ బాబు, బి మోహన్ రావు, సిపిఐ ఎంఎల్ నాయకులు కే కోటేశ్వరరావు, ఎం అంజిరెడ్డి, ఎస్ లక్ష్మయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తుళ్లూరు : అమిత్ షాను మంత్రివర్గం నుంచి తక్షణమే భర్తరఫ్ చేయాలని సిపిఎం, సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. పార్లమెంట్ లో అమిత్ షా చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ సిపిఎం,సిపిఐ ఆధ్వర్యంలో రాజధాని ప్రాంతం తుళ్లూరులో బి ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. నిరసనలో సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం రవి, సిపిఐ జిల్లా నాయకులు కాబోతు ఈశ్వరరావు మాట్లాడుతూ అమిత్ షా అంబేద్కర్ పై అభ్యంతరకరంగా మాట్లాడినా నోరుమెదపని చంద్రబాబు,పవన్ కళ్యాణ్,జగన్మోహన్ రెడ్డి వైఖరిపై మండిపడ్డారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి సిపిఎం నాయకులు రవి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఎం రాజధాని డివిజన్ నాయకులు ఎం భాగ్యరాజు,పేరం బాబురావు,గడ్డం కృష్ణ, షేక్ జానీ, సిపిఐ నాయకులు గుర్రం కొండ సత్యానందం తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి దుగ్గిరాల: దుగ్గిరాలలో పోస్టాఫీసు వద్ద సిపిఎం ఆధ్వర్యంలో నిరసనలో సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈమని అప్పారావు ప్రసంగించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు జె బాలరాజు, జి శ్రీనివాసరావు, శివ నాగేశ్వరరావు, ఈ పాములు, సాంబయ్య, సామేలు, మాణిక్యరావు , ఎం. నాగరాజు విజయ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్ : తాడేపల్లి పట్టణంలో భారత రాజ్యాంగ నిర్మాతను పార్లమెంటు సాక్షిగా అవమానపరిచిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని వామపక్ష పార్టీలైన సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో ఎంటిఎంసీ కార్యాలయం ఎదుట ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం తాడేపల్లి పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వరరావు, తాడేపల్లి ప్రాంత కార్యదర్శి కంచర్ల కాశయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అమిత్ షా అవమానించడం సిగ్గుచేటువని అన్నారు. వెంటనే అమిత్ షా తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం తాడేపల్లి పట్టణ నాయకురాలు దొంతి రెడ్డి శ్రీనివాస్ కుమారి, సిపిఎం పట్టణ నాయకులు వేముల దుర్గారావు, కొట్టే కరుణాకర రావు, దొంతి రెడ్డి విజయభాస్కర రెడ్డి, డి విజయ్ బాబు, కే బాబురావు, కే మేరీ, వి. శాస్త్రి, బి రామారావు, నీరుడు దుర్గారావు, సిపిఐ నాయకులు తుడిమెల్ల వెంకటయ్య, సిపిఐ నాయకులు మానికొండ డాంగే, గు ద్దంటి శివ, భాషా, ఖాసీం, శ్యామ్ ప్రసాద్ పాల్గొన్నారు.



పెదకాకానిలో నిరసన



మంగళగిరిలో


తుళ్లూరులో


దుగ్గిరాలలో



తాడేపల్లిలో


ప్రాతూరు రోడ్డు వద్ద



పొన్నూరులో


మేడికొండూరులో


చేబ్రోలులో

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరును పార్లమెంటు సాక్షిగా అవహేళన చేసిన కేంద్రమంత్రి అమిత్ షాను బర్తరఫ్ చేయాలని, సిపిఎం గుంటూరు జిల్లా సీనియర్ నాయకులు జొన్న శివశంకరరావు డిమాండ్ చేశారు. సోమవారం ఎంటిఎంసీ పరిధిలోని ప్రాతూరు రోడ్డు జాతీయ రహదారి వద్ద సిపిఎం శ్రేణులు అమిత్ షా వ్యాఖ్యలకు నిరసన తెలిపారు. సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కృష్ణ అధ్యక్షతన సభలో శివశంకరరావు మాట్లాడుతూ బిజెపి కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన తరువాత మత విద్వేషాలు రెచ్చగొడుతూ కులాల మధ్య, మతాల మధ్య చిచ్చుపెట్టే విధంగా పరిపాలన చేస్తుందని ఆయన విమర్శించారు. తక్షణమే కేంద్ర మంత్రి అమిత్ షాను మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని సిపిఎం డిమాండ్ చేస్తుందన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు దొంతి రెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా పరిపాలన చేయాల్సిన కేంద్ర బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగానికి ముప్పు తెచ్చే విధంగా వ్యవహరించటం దుర్మార్గమన్నారు. కార్యక్రమంలో సిపిఎం తాడేపల్లి మండల నాయకులు అమ్మిశెట్టి రంగారావు, కాజా వెంకటేశ్వరరావు, డోకిపర్తి రాజేంద్ర బాబు, నాయకులు కాటూరి చంద్రయ్య, అమ్మిశెట్టి రామారావు, ఎస్.కె గన్, డోకిపర్తి చిన్న, అమ్మిశెట్టి శివ, తాడే కోరు ఏసుబాబు, కొమ్మిరి శెట్టి సుబ్బారావు, బొడ్డు శంకం పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పొన్నూరు: అమిత్ షా రాజీనామా కోరుతూ పొన్నూరు ఐలాండ్ సెంటర్‌వద్ద గుంటూరు జిల్లా ప్రజానాట్యమండలి కార్యదర్శి ఆరేటి రామారావు అధ్యక్షతన నిరసన కార్యక్రమంలో నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ బుజ్జి , సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దండ లక్ష్మీనారాయణ, మాల మహాసభ నాయకులు చైతన్య, డీఎస్పీ నాయకులు కిషోర్ బాబు మాట్లాడారు. భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌పై అవమానకరమైన, అప్రతిష్టాకరమైన వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై దేశ వ్యాపితంగా ఆగ్రహావేశాలు పెల్లుబికినా, నిరసనలు వెల్లువెత్తినా ప్రధాని నరేంద్ర మోడీ అమిత్ షాను వెనకేసుకురావడం సిగ్గుచేటన్నారు. రాజ్యాంగం పెట్టిన బిక్షతోని తుక్కు ఐరన్ అమ్ముకొనే అమిత్ షా ఈరోజు మన దేశానికి హెూం మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి పదవిని అనుభవించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో గేయ రచయిత దేవరకొండ శ్రీనివాస్, నాయకులు ప్రభుదాసు, సతీష్ గోవిందరాజులు బాజీ నాగరాజు వీర రాఘవులు ప్రసాదు వెంకయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి -ప్రత్తిపాడు : హోం శాఖ మంత్రి అమిత్ షా క్షమాపణ చెప్పి తన పదవికి రాజీనామా చేయాలని సిపిఎం, సిపిఐ మరియు ప్రజా సంఘాలు డిమాండ్ చేశారు. ప్రత్తిపాడు బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. సిపిఎం నాయకులు ఆదినారాయణ అధ్యక్షతన సభలో జిల్లా నాయకులు బి లక్ష్మణరావు ప్రసంగించారు. కార్యక్రమంలో నాయకులు బొమ్మ కంటి రామారావు, గాలి నాగరాజు, యాకోబు, ప్రసాదు, ఆశీర్వాదం, దాదులు, ఏసుబాబు, సునీల్, నాగిరెడ్డి, భరత్ చందు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - చేబ్రోలు : అంబేద్కర్ అవమానించిన అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని కోరుతూ సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో చేబ్రోలులోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన ధర్నాలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దండా లక్ష్మీనారాయణ ప్రసంగించారు. కార్యక్రమంలో నాయకులు పల్లా ఆదిశేషు, సిహెచ్ హనుమంతరావు, చింతల శ్రీనివాసరావు, చౌడయ్య, షర్ఫుద్దీన్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి- మేడికొండూరు : మేడికొండూరు, సరిపురంలో సిపిఎం ఆధ్వర్యం లో నిరసన తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు బైరగాని శ్రీనివాసరావు, బి రామకృష్ణ, ఎస్ఎం బాష, ఆంజనేయులు, ఎం కృష్ణారావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తెనాలిరూరల్ : రాజ్యాంగాన్ని పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ చెంచుపేట ప్రజా సంఘాల కార్యాలయంలో సిపిఎం నాయకులు కొల్లిపర బాబు ప్రసాద్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు షేక్ హుస్సేన్ వలి, ఎస్ రాజ్యలక్ష్మి, ఎం సాంబశివరావు, బి బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - ఫిరంగిపురం : అమిత్‌షా వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేసూ తఫిరంగిపురంలో గ్రామపంచాయతీ కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ప్రదర్శన చేశారు. కార్యక్రమంలో నాయకులు షేక్ మస్తాన్ వలి, గుంటుపల్లి వెంకటేశ్వరరావు, ఎం లలితకుమారి, అంకమరావు పాల్గొన్నారు.



ప్రత్తిపాడులో



ఫిరంగిపురంలో

విద్యార్థులకు నేత్ర వైద్యపరీక్షలు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

రోటరీ క్లబ్ ఆఫ్ పండరీపురం ఆధ్వర్యంలో సాధినేని చౌదరయ్య పాఠశాలలో ఉచిత నేత్ర వైద్యశిబిరం నిర్వహించారు. నరసరావు పేట 'రామలింగారెడ్డి మాక్స్ విజన్' వైద్యులు పరీక్షలు నిర్వహించారు. సుమారు 400 మంది విద్యార్థులు ఈ శిబిరాన్ని వినియోగించుకున్నట్లు ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ వీరయ్య తెలిపారు. పాఠశాల ప్రిన్సిపల్ ప్రభాకరరెడ్డి, క్లబ్ ప్రెసిడెంట్ వారణాశి శరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడిగా స్వర్ణరాజు

ప్రజాశక్తి - కారంపూడి

పల్నాడు జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ కార్యవర్గ సమావేశం ఆదివారం నరసరావుపేటలోని మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. సమావేశంలో 2025-27 సంవత్సరాలకు సంబంధించి ఏపీ పీఈటీ-ఎస్ఎ(పిఇ) అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. అధ్యక్షులుగా బి.ఐ.స్వర్ణరాజు, కార్యదర్శిగా పి.ఖాదర్ మస్తాన్, గౌరవ అధ్యక్షులుగా పాల్ సుధాకర్, కోశాధికారిగా చినరత్తయ్య ఎన్నికయ్యారు.

ఘనంగా సావిత్రిబాయి జయంతి వారోత్సవాలు

ప్రజాశక్తి-ముప్పాళ్ల

మండలంలోని గోళ్లపాడు కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం వద్ద హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వారోత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాల ప్రిన్సిపల్ ఝాన్సీ సుహరులత, హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కంచర్ల బుల్లిబాబు తదితరులు పాల్గొన్నారు. పలువురు విద్యార్థులకు రగ్గులు పంపిణీ చేశారు.

మధ్యాహ్న భోజనం ప్లేట్లు పంపిణీ

ప్రజాశక్తి-అచ్చంపేట

స్నేహహస్తాలు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అచ్చంపేటలోని మెయిన్ పాఠశాల విద్యార్థులకు అవసరమైన మధ్యాహ్న భోజనం ప్లేట్‌లను మండల విద్యాశాఖాధికారి ఏకుల ప్రసాదరావు చేతుల మీదుగా సోమవారం అందజేశారు. రూ.40 వేల విలువైన, సుమారు 400 ప్లేట్లను నాలుగు పాఠశాలలకు అందజేశామని సంస్థ కోఆర్డినేటర్ బాబు తెలిపారు.

ఉన్నత పాఠశాల ఏర్పాటు చేయాలని వినతి

ప్రజాశక్తి -రెంటచింతల

మండల కేంద్రమైన రెంటచింతలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఏర్పాటు చేయాలని కన్నెగంటి హనుమంతు ఫౌండేషన్ అధ్యక్షులు, విద్యావేత్త నారాయణపురం శ్రీనివాసరావు కోరారు. సోమవారం ఎంఈఓ- శివ నాగేశ్వరరావుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఆంజనేయ స్వామి మాన్యంలో ఎనిమిదో తరగతి వరకు ఉన్న మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను అప్ గ్రేడ్ చేయాలని కోరారు.

విద్యార్థులకు దుప్పట్లు, పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-ఈపూరు

సూరే సీతమ్మ చారిటబుల్ ట్రస్టు ద్వారా సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని ప్రభుత్వ చీఫ్ విప్ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. మండలంలోని ముప్పాళ్ల గ్రామంలో రతన్ టాటా జయంతి సందర్భంగా సూరే సీతమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు దుప్పట్లు, పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే జీవి వేర్వేరుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జునరావు, పల్నాడు జిల్లా టిడిపి అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు, మండల పార్టీ అధ్యక్షులు టి బాలయ్య, ఐ కోటేశ్వరరావు, ట్రస్టు సభ్యులు కె వేణుమాధవ్, కె.చంద్రరావు పాల్గొన్నారు.

కత్తితో యువకుల వీరంగం

- మద్యం మత్తులో దాడి
- ఇద్దరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - పిడుగురాళ్ల

మద్యం మత్తులో యువకులు రెండు వర్గాలుగా మారి.. ఘర్షణకు దిగారు. కత్తితో ఓ వర్గంపై మరో వర్గం దాడి చేసింది. ఈ ఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. పట్టణంలో ఆదివారం రాత్రి చోటు చేసుకున్న ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పట్టణానికి చెందిన కంభంపాటి సూర్య, సుధాకర్, సురేష్ గోపి, పవన్‌లు.. రామకృష్ణ, వాసు, ప్రసాద్‌లు కలిసి రాజుపాలెం మండలం కొండమోడు గ్రామంలోని ఓ రెస్టారెంట్ వద్ద మద్యం సేవించారు. అక్కడ రెండు వర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. అనంతరం అక్కడ నుంచి పిడుగురాళ్లకు చేరుకున్నారు. అక్కడ మరోసారి గొడవ పడ్డారు. ఈ క్రమంలో వాసు అనే యువకుడు రోడ్డు పక్కనే ఉన్న చికెన్ పకోడి బండి వద్ద కత్తి తీసుకుని సుధాకర్, సూర్యలపై దాడి చేశాడు. తీవ్ర గాయాలపాలైన వారిని స్థానికులు ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.

మద్యం మత్తులో ఉన్న వాసు.. ఇతరులపైనా దాడి చేయడంతో స్థానికులు దేహశుద్ధి చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు.. ఘటన స్థలిని పరిశీలించి, ఇరు వర్గాలపై కేసు నమోదు చేశారు.

సంక్షేమానికి విఘాతంగా కులధ్రువీకరణ సమస్య

ప్రజాశక్తి-సత్తెనపల్లి టౌన్



రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ కోసం ఏపీ ప్రభుత్వం నియమించిన కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రాను ప్రగతిమాదిగ దాసు సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు అంకాళ్ల నాగరాజు, కార్యవర్గ సభ్యులు సోమవారం గుంటూరు కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో కలసి వినతిపత్రం అందించారు. ఎస్సీ వర్గీకరణకు తాము అనుకూలమని.. ఈ వర్గీకరణ ఫలాలు పొందాలంటే కుల ధ్రువీకరణ సమస్య పరిష్కారం కావాలని వివరించారు. దాదాపు మూడున్నర దశాబ్దాలుగా కులధ్రువీకరణ సమస్య తమ అభివృద్ధికి తీవ్ర విఘతంగా మారిందని చెప్పారు. 2019లో జీవో 58 ద్వారా కుల సవరణ చేసి తహసీల్దార్ ధ్రువపత్రం ఇవ్వాలనే జీవో ఉన్నప్పటికీ అధికారులు అమలు చేయకుండా తీవ్ర అబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. కులగణన ద్వారా జరిగిన పొరపాట్లను సరిచేసుకోవడంతోపాటు జీవో 58ను రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం అమలు చేసేలా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘ నాయకులు తిరుపతి నరేంద్రనాథ్, అంకాళ్ల ప్రవీణ్, సాయిచంద్, సుబ్బయ్య పాల్గొన్నారు.

బాలోత్సవంలో సత్తా చాటిన బాలలు

ప్రజాశక్తి- మాచర్ల

మాచర్ల మండలంలోని ఎత్తిపోతల గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల విద్యార్థులు ఇటీవల నరసరావుపేట జిల్లా కేంద్రంలోని పల్నాడు బాలోత్సవ ఆటల పోటీలలో పాల్గొని పలు విభాగాల్లో బహుమతులు దక్కించుకున్నారు. మొత్తం 45 మంది విద్యార్థులు జానపద కళానృత్యం, వ్యాసరచన, రంగవల్లులు, దేశభక్తి గీతాలు, కోలాటం తదితర విభాగాల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ చూపారని ప్రధానోపాధ్యాయురాలు దుర్గాభవానీ తెలిపారు. విద్యార్థులను అభినందించారు.

పిల్లల పండగలో విద్యార్థుల ప్రతిభ

పల్నాడు జిల్లా : ఈ నెల 28, 29 తేదీలలో పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణంలోని పాలడుగు నాగయ్య చౌదరి కొత్త రఘురామయ్య కళాశాల ప్రాంగణంలో జరిగిన బాలోత్సవంలో జొన్నలగడ్డ గ్రామ పరిధిలో ఉన్న కె-రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపారు. పలు విభాగాల్లో బహుమతులు సాధించినట్లు ప్రిన్సిపల్ బర్నబాస్ తెలిపారు. విద్యార్థులను కె-రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు, డైరెక్టర్ కోమటినేని నాసరయ్య, క్యాంపస్ ఇన్‌చార్జి కోట బాపూజీ, అకాడమిక్ కో- ఆర్డినేటర్ హేమంత్, ఉపాధ్యాయులు అభినందించారు.

నిర్ధిష్టమైన ప్రణాళికతో నియోజకవర్గ అభివృద్ధి

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

రానున్న ఆరు నెలల వ్యవధిలో నిర్ధిష్టమైన ప్రణాళికతో గురజాల నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. సోమవారం పట్టణంలోని టిడిపి కార్యాలయం వద్ద నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గడిచిన ఐదేళ్లలో నియోజకవర్గంలో ఎటువంటి అభివృద్ధి కూడా లేదన్నారు. అవినీతి, దోపిడీలే జరిగాయన్నారు. గత ప్రభుత్వంలో వాటర్ కెనాల్స్ రిపేర్లు చేయకుండానే నిధులు తీసుకున్నారని ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చాక సొంత నిధులతో కాల్వలు మొత్తం శుభ్రం చేశామన్నారు. అధికారంలోకి రాకముందు పిడుగురాళ్ల బైపాస్‌ను ఆరు నెలల్లో పూర్తి చేస్తామని చెప్పి చివరి వరకూ చేయలేకపోయారని తెలిపారు. మెడికల్ కళాశాల నిధులు కూడా పక్కదారి పట్టించారని, ఇంటింటికీ కుళాయిలు వేస్తామని చెప్పి రోడ్లు ఛిద్రం చేశారని ఆరోపించారు. మున్సిపల్ శాఖ మంత్రితో చర్చించి పిడుగురాళ్ళ పట్టణ అభివృద్ధికి అవసరమయిన నిధులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. రూ.10 కోట్ల నిధులతో పట్టణంలో పార్కు ఏర్పాటు చేస్తామన్నారు.

సచివాలయ సిబ్బంది పనితీరు మార్చుకోవాల్సిందే..

ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

ప్రజాశక్తి-సత్తెనపల్లి టౌన్



గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది పనితీరుపై తరచూ ఫిర్యాదులు వస్తున్నాయని, విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. పనితీరు మార్చుకోవాలని హితవు పలికారు. స్థానిక మున్సిపల్ కౌన్సిల్ సమావేశం చైర్మన్ చల్లంచెర్ల లక్ష్మి తులసి అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఎక్స్‌అఫీషియో మెంబరుగా ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పాల్గొంత్నారు. తొలుత జనసేన పార్టీ కౌన్సిలర్ సుమన్ మాట్లాడుతూ కొన్ని సచివాలయాలలో సిబ్బంది పనితీరు చాలా ఇబ్బందిగా ఉందన్నారు. విధులకు సక్రమంగా హాజరు కావడం లేదని చెప్పారు. కొన్నిచోట్ల అవినీతికి పాల్పడుతున్నారని, అందుకు సంబంధించిన ఆధారాలు తన వద్ద ఉన్నాయని తెలిపారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే కన్నా.. తక్షణమే అన్ని సచివాలయాల సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించాలని కమిషనర్ షమ్మిని ఆదేశించారు. అనంతరం బడ్జెట్‌ను కౌన్సిల్ ఏక గ్రీవంగా ఆమోదించింది.



పత్రికల్లో 'ప్రజాశక్తి'ది ప్రత్యేక స్థానం

ప్రజాశక్తి - వినుకొండ

పత్రికా రంగంలో ప్రజాశక్తిది ప్రత్యేక స్థానమని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు తెలిపారు. చీఫ్ విప్ క్యాంపు కార్యాలయంలో 'ప్రజాశక్తి' నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయనతోపాటు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రజాశక్తి విలేకరి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు గోవిందు నాయక్, గంధం సుబ్బారావు, వాసుదేవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మదర్ థెరిసా జీవితం ఆదర్శం

ప్రజాశక్తి- మాచర్ల రూరల్

మదర్ థెరిసా జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని మాచర్ల మున్సిపల్ చైర్మన్ పోలూరు నరసింహారావు, మండల విద్యాశాఖ అధికారి అల్లి సురేష్ అన్నారు. మదర్ థెరిసా సేవా సమితి 2025 నూతన క్యాలెండర్‌ను సోమవారం సమితి కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా థెరిసా సేవా సమితి చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. సేవాసమితి అధ్యక్షులు గాదే కిరీటిరెడ్డి, వ్యవస్థాపక అధ్యక్షుడు జక్కిరెడ్డి మరెడ్డి, చిలమకూరి నాగిరెడ్డి, పెన్షనర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అందుగుల చంద్రయ్య, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎరబోతుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి కృషి అభినందనీయం

ప్రజాశక్తి-అచ్చంపేట

తాను ఎక్కడ పని చేసినా.. అక్కడ విద్యాభివృద్ధికి ఆలూరి ఎనోశ్‌బాబు చేసిన కృషి అభినందనీయమని పలువురు వక్తలు కొనియాడారు. అచ్చంపేట మండలంలోని చెరుకుంపాలెం మండల ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆలూరి ఎనోశ్ బాబు ఉద్యోగ విరమణ కార్యక్రమం సోమవారం పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన ఎంఈఓ ఏకుల ప్రసాద్, నియోజవర్గ టిడిపి మహిళా అధ్యక్షురాలు చల్లా అనుపకళ మాట్లాడారు. విద్యతో ఎంతోమంది జీవితాల్లో వెలుగులు నింపారని ప్రశంసించారు. అనంతరం ఎనోశ్‌బాబు దంపతులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సహ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎం.ఎల్.ఆర్ ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి - రెంటచింతల

రిటైర్డ్ హెచ్ఎం దివంగత మోదుగు లక్ష్మారెడ్డికి చెందిన ఎం.ఎల్.ఆర్ ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయమని మిట్ట గుడిపాడు కేజీబీవీ ప్రిన్సిపాల్ రాజకుమారి అన్నారు. సోమవారం పాఠశాలకు రూ.86 వేలు విలువ చేసే 5.1 కేవీ కెపాసిటీ గల ఇన్వర్టర్, 4 బ్యాటరీలను అందజేశారు. ఫౌండేషన్ తరపున ఇప్పటికే నాలుగు కంప్యూటర్లను కూడా అందజేసిన విషయాన్ని ప్రిన్సిపాల్ రాజకుమారి గుర్తు చేశారు.

పాఠశాలకు కంప్యూటర్ సామాగ్రి వితరణ

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలోని కొచ్చర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బెస్ట్ రన్నర్స్ అధినేత తూబాటి కిషోర్ కుమార్ కంప్యూటర్, ప్రింటర్‌ను ప్రధానోపాధ్యాయులు ఆవులమంద వెంకటేశ్వరరావుకు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల పరీక్ష అవసరాల నిమిత్తం సేవా దక్పథంతో కంప్యూటర్, ప్రింటర్ అందజేసిన బెస్ట్ రన్నర్స్ సభ్యులను అభినందించారు.

ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి

ప్రజాశక్తి - విజయపురిసౌత్

ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని వ్యవసాయ శాఖ వీఐఏ శ్రీమల్లి అన్నారు. సోమవారం నాగులవరం గ్రామంలో చింతల తండా యూనిట్ మహిళా రైతు జె.అనంతలక్ష్మి ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ విధానం ద్వారా సాగు చేసిన ఆకుకూరలు, కూరగాయలను స్థానిక సచివాలయం వద్ద స్టాల్స్‌లో ప్రదర్శించారు.

సీఎస్ నియామకంపై హర్షం

ప్రజాశక్తి-మంగళగిరి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా విజయానంద్ నియామకంపై ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు హర్షం వ్యక్తం చేశారు. సుదీర్ఘ అనుభవంతోపాటు ఎక్కడ పని చేసినా ఆ సంస్థల అభివృద్ధికి నీతి నిజాయితీలతో కృషి చేసిన విజయానంద్.. నూతన బాధ్యతలకు పూర్తిస్థాయిలో న్యాయం చేస్తారన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

వీరరాఘవయ్య పరిశోధనలకు గుర్తింపు



ప్రజాశక్తి-పెదనందిపాడు


స్థానిక పీఏఎస్ కళాశాల ఎంసీఏ విభాగాధిపతి, ప్రిన్సిపాల్ డాక్టర్ గుర్రం వీర రాఘవయ్యకు పశ్చిమబెంగాల్‌లోని 'వెల్ రెడ్ ఫౌండేషన్' స్వామి వివేకానంద ప్రైడ్ ఎచీవర్స్ అవార్డును అందించింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటం క్రిప్టోగ్రఫీ రీసెర్చ్ అప్లికేషన్స్‌కు సంబంధించి జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురించిన పరిశోధనా పత్రాలకు గానూ ఈ గుర్తింపు లభించింది. ఈ మేరకు కళాశాల అధ్యాపకులు, ఇతర సిబ్బంది ఆయనను అభినందించారు.



చిరువ్యాపారులకు తోపుడుబండ్ల వితరణ

ప్రజాశక్తి - తుళ్లూరు

నిరుపేదలైన చిరువ్యాపారులకు టిడిపి మండల మాజీ అధ్యక్షులు జొన్నలగడ్డ కిరణ్ కుమార్ సోమవారం తుళ్లూరులో తోపుడుబండ్లు ఉచితంగా అందజేశారు. మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో వారి జీవనోపాధికి అవసరమైన బండ్లను అందజేశానని ఆయన తెలిపారు. కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు జమ్ముల అనిల్ కుమార్, బండ్ల పట్టాభి రామయ్య, జమ్ముల హరికిరణ్ పాల్గొన్నారు.



ఇప్పటంలో వివేకానంద విగ్రహం తొలగింపు

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఎంటిఎంసి పరిధిలోని ఇప్పటం గ్రామంలో స్వామి వివేకానంద విగ్రహాన్ని సోమవారం మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు తొలగించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు, వివేకానంద విగ్రహ కమిటీ నాయకులు తొలగింపుపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆక్రమణకు గురవుతున్న ప్రభుత్వ స్థలంలోనే గతంలో స్వామి వివేకానంద విగ్రహం, పార్కును ఏర్పాటు చేశామని చెప్పారు. నేడు మున్సిపల్ అధికారులు పోలీసులను పెట్టి మరీ, గ్రామంలో ఎవరికి ఇబ్బంది లేకపోయినా విగ్రహం తొలగించడం దారుణమని తెలిపారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

ప్రజాశక్తి - పెదకాకాని

మండల పరిధిలోని వెనిగండ్ల జిల్లా పరిషత్తు పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎస్టీయూ ఆధ్వర్యంలో పుస్తకాలు పంపిణీ చేశారు. 152 పేజీలతో విషయపరిజ్ఞాన పుస్తకాలను అందజేశామని వారు తెలిపారు.

పలు దేశాల్లో మాతృభాషలోనే విద్యాబోధన



ప్రజాశక్తి - ఏఎన్‌యూ

విద్యార్థి దశలో ఎన్ని సవాళ్లు ఎదురైనా లక్ష్యసాధన మరువకూడదని హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ జి.ఉమామహేశ్వరరావు అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో సోమవారం ఆర్ట్స్ కామర్స్ అండ్ లా, సైన్స్, ఫార్మసీ, వ్యాయామ విద్య, ఆర్కిటెక్చర్, ప్లానింగ్ కళాశాలలు సంయుక్తంగా ఇండక్షన్ అండ్ ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించాయి. ముఖ్యఅతిథిగా హాజరైన ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ.. ఆంగ్ల మాధ్యమంలో ఉన్న పుస్తకాలను మాతృభాషలో అనువాదం చేయించి విద్యార్థులకు అందుబాటులో ఉంచాల్సిన అవసరం ఉందన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో అత్యధిక సంఖ్యలో ఆవిష్కరణ చేస్తున్న దేశాలన్నీ కూడా విద్యాబోధనను వారి మాతృభాషలోనే బోధిస్తున్నాయని గుర్తు చేశారు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయ మేనేజ్మెంట్ డీన్ ప్రొఫెసర్ బెల్లంకొండ రాజశేఖర్ మాట్లాడుతూ కోరుకున్న కలలు సఫలీకృతం కావాలంటే కృషి, పట్టుదల, అంకితభావం అలవర్చుకోవాలని సూచించారు. ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య కె.గంగాధరరావు మాట్లాడుతూ.. వర్సిటీ క్యాంపస్‌లో ఉన్న వసతుల్ని విద్యార్థుల సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఆర్ట్స్ కామర్స్, లా కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎం.సురేష్‌కుమార్, ఇన్చార్జి రెక్టార్ ఆచార్య కె.రత్న షీలామణి, ఇన్చార్జి రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం, వర్సిటీ కళాశాలల ప్రిన్సిపాల్స్ ఆచార్య కె.వీరయ్య, ఆచార్య పి.జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

క్రీడలు మానసిక ఉల్లాసానికి, శరీర దారుఢ్యానికి ఎంతో దోహదం చేస్తాయని మార్క్సిస్ట్ మాసపత్రిక ఎడిటర్ ఎస్.వెంకటరావు అన్నారు. సోమవారం తాడేపల్లి పట్టణంలోని సుందరయ్య నగర్‌లో భవన నిర్మాణ కార్మిక సంఘం తాడేపల్లి పట్టణ కమిటీ సమావేశం బత్తుల రాజు భవన్‌లో నిర్వహించారు. కార్మిక సంఘం నాయకులు ఎస్.భుజంగరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ యువకులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. సంక్రాంతి పండగ సందర్భంగా వివిధ రకాల ఆటల పోటీలు భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం అభినందించదగ్గ విషయమన్నారు. వచ్చే నెల 5న పలు సంక్రాంతి ఆటల పోటీలను, సాంస్కృతిక కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో పల్లంట్ల రామచంద్రరావు, బి.చంద్రశేఖర్, శ్యామ్, వెంకటేశ్వర్లు, చిన్ని కొండ, బి.శ్రీను, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటరావు

క్లాప్ డ్రైవర్ల వేతనాలు చెల్లించాలని వినతి

ప్రజాశక్తి-మంగళగిరి

క్లాప్ ఆటో డ్రైవర్ల పెండింగ్ జీతాలు, ఇతర సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ క్లాప్ ఆటో డ్రైవర్ల యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ కమిషనర్ ఎస్.అలీంబాషాకు వినతిపత్రం అందజేశారు. రెండు నెలల నుంచి వేతనాలు చెల్లించకపోవడంతో క్లాప్ ఆటో డ్రైవర్లు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని విన్నవించారు. వీరికి పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు. ఆప్కాస్‌లో చేర్చి ప్రతినెలా వేతనం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు జె.వి.రాఘవులు, సిఐటియు నాయకులు బి. వెంకటేశ్వరరావు, యూనియన్ నాయకులు డి.శివ, పి.శ్రీనివాసరావు, టి.సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.



కమిషనర్‌కు వినతిపత్రం అందిస్తున్న యూనియన్ నాయకులు

మహాభారతంలోనే జీవిత పాఠాలు

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

నేటి యువత మహాభారతం నుంచి జీవిత పాఠాలు నేర్చుకోవాలని ప్రముఖ ప్రవచన కర్త మంచికంటి వెంకటేశ్వరరావు సూచించారు. లిపి డాట్ గేమ్ యాప్‌ను సోమవారం కేఎల్ యూనివర్సిటీలో ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ లిపి డాట్ గేమ్ మన భారతీయత.. మన మహాభారతం అనే నినాదంతో, 2025 లో తెలుగు వారందరికీ ఆడియోల రూపంలో మహాభారతాన్ని అందుబాటులోకి తీసుకువచ్చిందని తెలిపారు. కెఎల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి.పార్థసారథి వర్మ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు టెక్నాలజీని జోడించి సమాజానికి అందించడం అభినందనీయమన్నారు. లిపి డాట్ గేమ్ యాప్ డైరెక్టర్ చాగంటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




శ్రమదానం చేపట్టిన సీఐటీయూ

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

తాడేపల్లి పట్టణ పరిధిలోని సుందరయ్య నగర్ మహానాడు బత్తులరాజు భవన్ ఆవరణలో సోమవారం సీఐటీయూ కార్యకర్తలు శ్రమదానం చేపట్టారు. పనికిరాని మొక్కలను, చెత్తాచెదారాన్ని తొలగించి, ఆ ప్రాంతాన్ని శుభ్రపరిచారు. కార్యక్రమంలో సీఐటీయూ తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, ఎస్.భుజంగరావు, చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

వేడుకల్లో నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

ప్రజాశక్తి - పెదకాకాని



నూతన సంవత్సర వేడుకలు చేసుకునే యువకులు నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ నారాయణస్వామి హెచ్చరించారు. వేడుకల పేరుతో మంగళవారం రాత్రి, బుధవారం మద్యం సేవించి వాహనాలు నడిపినా.. మద్యం మత్తులో అల్లర్లకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. అర్ధరాత్రి ఆరుబయట వేడుకలకు అనుమతులు లేవని స్పష్టం చేశారు. మండలంలో సెక్షన్ 30, 163 అమలులో ఉంటాయని చెప్పారు.



మల్కాపురం చెరువు పరిశీలన

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరు మండలం మల్కాపురం గ్రామంలో ఉన్న చెరువును ఢిల్లీ యూనివర్సిటీ రిటైర్డ్ వైస్ చాన్సలర్ సి.ఆర్.బాబు, సీఆర్‌డీఏ డీఈ వేణుగోపాల్, డీసీడీవో బి.శ్రీనివాసరావు, ఇతర అధికారులు సోమవారం పరిశీలించారు. చెరువు అపరిశుభ్రంగా ఉందని, రోగాలు ప్రబలుతున్నాయని తుళ్లూరు సీఆర్‌డీఏ ప్రాంతీయ కార్యాలయంలో నిర్వహిస్తున్న గ్రీవెన్స్‌డేలో స్థానికులు వినతిపత్రం అందజేశారు. ఈ నేపథ్యంలో సీఆర్‌డీఏ అదనపు కమిషనర్ జి.సూర్య సాయి ప్రవీణ్ చంద్ ఆదేశాల మేరకు అధికారులు చెరువును పరిశీలించారు. అనంతరం శాఖమూరు, ఐనవోలు చెరువులనూ పరిశీలించి.. వాటిని ఏ విధంగా అభివృద్ధి చేయాలనే అంశంపై చర్చించారు.



బాలల హక్కులకు భంగం కలిగిస్తే చర్యలు

ప్రజాశక్తి-మంగళగిరి

బాలల హక్కులకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని పలువురు వక్తలు తెలిపారు. గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సోమవారం మంగళగిరి ప్రెస్ క్లబ్‌లో సోమవారం బాలల హక్కులపై అవగాహన సదస్సు నిర్వహించారు. పిల్లలకు మంచి, చెడులపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. గ్రామాలలో బాలల హక్కుల ఉల్లంఘన అధికంగా ఉందని.. లైంగిక వేధింపులనేవి ప్రధానమైనవని చెప్పారు. కార్యక్రమంలో లక్ష్మీ నరసింహస్వామి ఎడ్యుకేషన్ సొసైటీ ప్రిన్సిపల్ మేకల మోహన రావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీదేవి, గుడ్ షెఫర్డ్ ప్రతినిధులు పాల్గొన్నారు.



బాల్యవివాహ రహిత సమాజానికి కృషి

ప్రజాశక్తి - ఏఎన్‌యు

బాల్య వివాహాలు లేని సమాజం కోసం అందరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ వి.దివ్య తేజోమూర్తి అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఆర్కిటెక్చర్, ప్లానింగ్ కళాశాలలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో బాల్యవివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సామాజిక రుగ్మతలు రూపుమాపేందుకు ఎన్ఎస్ఎస్ వివిధ రకాలుగా కార్యక్రమాలను చేపడుతోందని చెప్పారు. కార్యక్రమంలో ఆర్కిటెక్చర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఆచార్య కేవీ నిరుపమ, అధ్యాపకులు డాక్టర్ షకీలా నూర్ బాషా, ర్యూనీ, ఉషాకిరణ్, స్వప్న, చంద్రమోహన్, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు దోమతెరల పంపిణీ

ప్రజాశక్తి -తెనాలిరూరల్

దోమ కాటు నుంచి విద్యార్థులకు రక్షణ కల్పించాలనే ఉద్దేశంతో అగాపే లవ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని పలు హాస్టల్లో దోమ తెరలు పంపిణీ చేశారు. తెనాలి పట్టణ సహాయ మలేరియా అధికారి చెరసాని ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సంస్థ అధ్యక్షులు పల్లికొండ రవికుమార్, విక్టర్ పాల్ తదితరులు బాలికల ఎస్సీ, ఎస్టీ, బాలుర బీసీ వసతిగృహాల్లో వీటిని అందజేశారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పోలీసు ఉద్యోగాలకు 166 మంది ఉత్తీర్ణత

దేహదారుఢ్య పరీక్షల్లో 88 మందికి అనర్హత

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పోలీసు ఉద్యోగాలకు దరఖాస్తు చేసిన వారికి సోమవారం గుంటూరు పోలీసు పేరేడ్ గ్రౌండ్స్‌లో అభ్యర్థులకు దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించారు. జిల్లా ఎస్‌పి ఎస్.సతీష్‌కుమార్ పర్యవేక్షణలో తొలి రోజు 290 మంది అభ్యర్థులకు పరీక్షలకు హాజరు కాగా వీరిలటో 36 మందికి సరైన ధృవపత్రాలు లేకపోవడంతో తిరస్కరించడంతో వారు వెనుదిరిగారు. అలాగే 253 మందికి శరీర కొలతల పరీక్షలు నిర్వహించగా 39 మంది ఛాతి, ఎత్తు, కొలతలు సరిపోక తిరస్కరణకు గురయ్యారని ఎస్‌పి తెలిపారు. 215 మందికి 1600 మీటర్ల పరుగు పందెం నిర్వహించగా 32 మంది అనుర్హులుగా నిర్ధారించారు. 183 మంది తదుపరి పరీక్షలకు అర్హత సాధించారు. 183లో ఒక అభ్యర్థి స్వచ్ఛందగా వైదొలగగా 182 మంది 100 మీటర్ల పరుగు పందెకు హాజరు అయ్యారు. వీరిలో 74 మంది అర్హత సాధించగా మిగతా 108 మంది అనర్హులుగా తేలారు. 183 మంది లాంగ్ జంప్‌నకు హాజరు కాగా 166 మంది ఉత్తీర్ణులు అవ్వగా 17 మంది అనర్హతకు గురయ్యారు. మొత్తంగా 254 మంది అభ్యర్థులకు గాను తొలి రోజు అన్ని పరీక్షలు అనంతరం 166 మంది అర్హత సాధించగా 88 మంది అనర్హతకు గురయ్యారు.



పరుగు పోటీలో అభ్యర్థులు

టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి హాసినికి కమిషనర్ అభినందన

ప్రజాశక్తి-గుంటూరు

టేబుల్ టెన్నిస్‌లో జాతీయ స్థాయిలో ప్రతిభ చూపిన హాసిని చదువు లోనూ ముందుంటూ ఆదర్శం గా నిలుస్తుందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. నగరపాలక సంస్థ ఎన్టీఆర్ స్టేడియంలో టేబుల్ టెన్నిస్‌లో శిక్షణ పొంది, రాష్ట్ర స్థాయిలో అండర్-19, అండర్-17, ఉమెన్స్ విభాగాల్లో ప్రతిభచాటి, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన పి.హాసినిని సోమవారం కమిషనర్ అభినందించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ క్రీడలను ప్రతి ఒక్కరి జీవితంలో భాగం చేసుకోవాలని, తల్లిదండ్రులు చిన్నారులను క్రీడల పట్ల ప్రోత్సహించాలన్నారు. క్రీడల వలన చిన్నారుల్లో మానసిక, శారీరక ధారుడ్యంతోపాటు చదువులోను ముందుంటారని టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి హాసిని రుజువు చేసిందన్నారు. ఎన్టీఆర్ స్టేడియంలో శిక్షణ పొందిన హాసిని ఈనెల 20 నుండి 22 వరకుకాకినాడలో జరిగిన ఏపి స్టేట్ చాంపియన్షిప్ టేబుల్ టెన్నిస్ పోటీల్లో అండర్-19 విభాగంలో బంగారు, అండర్-17 విభాగంలో రజత, ఉమెన్స్ విభాగంలో కాంస్య పతకాలు సాధించి, గుంటూరు నగర ఖ్యాతిని చాటిందన్నారు. రాష్ట్ర పోటీల్లో ప్రతిభ చూపిన హాసిని జనవరి 3 నుండి వడోదరలో జరగనున్న జాతీయస్థాయి జూనియర్ అండ్ యూత్ నేషనల్ చాంపియన్షిప్ లో పాల్గొనున్నదని, ఆ పోటీల్లో కూడా ఉత్తమ ప్రతిభతో పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. హాసినిని ప్రోత్సహించిన తండ్రి కోటేశ్వరరావు, కోచ్ సురేంద్ర, గుంటూరు జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎన్.వి.గురుదత్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు.



జెకెసి కళాశాల, మనసు ఫౌండేషన్ ఒప్పందం

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక జెకెసి కాలేజి, బెంగుళూరుకు చెందిన మనసు ఫౌండేషన్ అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు.ఈ ఒప్పందం ద్వారా 80వేలకుపైగా అరుదైన, విలువైన పుస్తకాలు పిడిఎఫ్ పార్మెట్‌లో కళాశాల విద్యార్థులకు, అధ్యాపకులకు కళాశాల గ్రంధాలయంలో అందుబాటులోకి వస్తా యని కళాశాల సెక్రెటరీ జాగర్లమూడి మురళీమోహన్ అన్నారు. అంతరించిపోతున్న మాతృభాష తెలుగు వాడకం ద్వారా పెరుగుతుందని చెప్పారు. మనసు ఫౌండేషన్ చైర్మన్ మన్నం వెంకటరాయుడు మాట్లాడుతూ తెలుగు భాషలోఉన్న విలువైన పుస్తకాలను వివిధ సంస్థల నుండి, వ్యక్తుల నుండి సేకరించి, వాటిని డిజిటలైజేషన్ చేసి, పిడిఎఫ్ ఫార్మెట్‌లో సంస్థలకు, సమాజానికి అందించాలని గొప్ప సంకల్పంతో మనసు ఫౌండేషన్ పనిచేస్తుందన్నారు. నూతనమైన ఈ ప్రక్రియ ద్వారా భవిష్యత్ తరాలకు, పరిశోధ కులకు, ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో పీజీ కోర్సుల డైరెక్టర్ ఎస్.ఆర్.కె.ప్రసాద్, ప్రిన్సిపాల్ గోపింద్, గ్రంధాలయాధికారి చెరుకూరి నాగభవాని, పారా అశోక్ పాల్గొన్నారు.



ఒప్పంద పత్రాలు మార్చుకుంటున్న ఇరు సంస్థల ప్రతినిధులు

అంతరిక్ష విజ్ఞానంపై అవగాహన

ప్రజాశక్తి-గుంటూరు : చిల్డ్రన్ స్పేస్ క్లబ్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సోమవారం స్థానిక పిన్నపాటి ప్రభుదాస్ మున్సిపల్ కార్పోరేషన్ హైస్కూల్ సంజీవయ్య నగర్‌లో అంతరిక్ష విజ్ఞానంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ నాసా సైంటిస్ట్ చందూ సాంబశివరావు పాల్గొని అంతరిక్షంలో 8రోజుల్లో తిరిగి రావాల్సిన సునీత విలియమ్స్ 153 రోజులు దాటిపోయినా, ఆపై ఆరోగ్యం క్షీణిస్తుందా అనే అంశంపై మాట్లాడారు. సునీత విలియమ్స్, నిల్మోర్ 6నెలలకు పైగా ఐఎస్ఎస్‌లో ఉన్నారని, వ్యోమగాముల ఆరోగ్యాన్ని నిశితంగా పరిశీలిస్తున్నట్లు నాసా తెలిపిందన్నారు.గురుత్వాకర్షణ అంతరిక్షంలో ఉండకపోవడం వలన కండరాలు, ఎముకలు, రక్తప్రసరణ మీద ప్రభావితం చూపుతుందని అన్నారు. ఆహార పానీయాల విషయంలో ఏకొరత ఉండదని, ప్రతి రోజూ వ్యాయామం చేస్తారని, అంతరిక్షంలో ఉన్నడు ముఖ్యంగా మానసిక ఆరోగ్యం ఎంతో ముఖ్యం అన్నారు. ఈ కార్యక్రమానికి జి.శాంత మూర్తి అధ్యక్షత వహించారు. విద్యార్థులకు రీడింగ్ స్కిల్స్ ఎబిలిటీ టెస్ట్ నిర్వహించారు. అంతరిక్ష విజ్ఞానంపై అడిగిన ప్రశ్నలకు జవాబులు చెప్పిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న చందూ సాంబశివరావు, శాంతమూర్తి

కౌలు రైతు ఆత్మహత్యాయత్నానికి కారణమైన

ఎరువుల వ్యాపారిపై చర్యలు తీసుకోవాలి

రైతు, కౌలురైతు, వ్యకాస సంఘాల డిమాండ్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కళ్లముందే కళ్లంలో పంటను దౌర్జన్యంగా తీసుకుపోతే తట్టుకో లేక ఆత్మహత్యకు పాల్పడి, నరసరావుపేట ప్రైవేటు వైద్యశాల లో చికిత్స పొందుతున్న కౌలురైతు చెన్నంశెట్టి కోటేశ్వర రావును రైతు, కౌలురైతు సంఘం నాయకులు సోమవారం పరామర్శించారు. ఎరువుల వ్యాపారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, రైతుకు న్యాయం చేయాలని కౌలురైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె. రామారావు, వై.రాధాకృష్ణ, రైతుసంఘం జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు , వ్యవ సాయ కార్మిక సంఘం నాయకులు ఈపూరి లక్ష్మీశ్వరరెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నకరికల్లు మండలం కుంకలగుంట గ్రామానికి చెందిన పురుగు మందుల వ్యాపారి డబ్బులు చెల్లించాలని ఒత్తిడి చేయడం, రైతు కల్లం లోని పంట 80 బస్తాల ధాన్యాన్ని దౌర్జన్యంగా తీసుకువెళ్లడం అమానవీయమన్నారు. ఈ సంఘటనతో తీవ్ర మనస్తాపానికి గురైన కుంకలగుంట శివారు పాపిశెట్టి పాలెం గ్రామానికి చెందిన కౌలు రైతు చెన్నంశెట్టి కోటేశ్వరరావు పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడన్నారు. ఆయన కుటుంబ సభ్యులను కలిసి వివరాలు తెలుసుకున్నారు. కౌలురైతు భార్య సరోజిని మాట్లాడుతూ 3 ఏళ్ల నుండి 4 ఎకరాల మాగాణి, 1.5 ఎకరంలో మిర్చి పంట సాగు చేస్తూ అవసరమైన పురుగు మందులను కుంకలగుంటకు చెందిన ఎరువుల వ్యాపారి రాజేంద్రప్రసాద్ వద్ద అప్పు తీసుకున్నామన్నారు. మిర్చి పంటను తామర పురుగు, నల్లి సోకడంతో పూర్తిగా దెబ్బతినడంతో అప్పు చెల్లించలేక పోయామన్నారు. విడతల వారీగా చెల్లిస్తామని చెప్పి ఒక ఏడాది 60 బస్తాలు, మరో ఏడాది 30 బస్తాలు ధాన్యం 3వ ఏడాది రూ. 50 వేలు చెల్లించామని, అయినప్పటికీ ఇటీవల నూర్పిడి సమయంలో కల్లం వద్దకు గుమస్తాని పంపి బలవంతంగా ధాన్యం మొత్తాన్ని తీసుకెళ్లారని రైతు సంఘం నాయకుల ముందు ఆమె వాపోయారు. రైతు కోటేశ్వరరావు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడం, పెట్టుబడులు తీర్చే దారి లేకపోవడంతో ఆత్మహత్యకు పాల్పడ్డారన్నారు. గమనించి వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లామన్నారు. అక్కడి నుండి గుంటూరు తీసుకెళ్లమన్నారని, తాము నరసరావుపేటలోని కేర్ ఆసుపత్రిలో వైద్యం చేయిస్తున్నామన్నారు. వారికి ఇద్దరు కుమారు లున్నారని ఒకరు బిటెక్ అయిపోయి ఉద్యోగ ప్రయత్నాల్లో ఉన్నారని, మరొకరు బిటెక్ చదువుతున్నారని తెలిపారు. కుటుంబ సభ్యులతో మాట్లాడిన అనంతరం నాయకులు మాట్లాడుతు . ఇంత జరిగినా పోలీసులు ఇంత వరకు వ్యాపారిపై ఏరకమైన చర్యలు తీసుకోలేదన్నారు. కౌలు రైతుల ఆత్మహత్యల నివారణకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో ఆత్మహత్యకు పాల్పడిక వారి కుటుంబాలకు సహాయాన్ని అందించిన జనసేన నేత పవన్ కల్యాణ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా ఉన్నారు. ప్రభుత్వం వెంటనే కౌలు రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని, మెరుగైన వైద్య చికిత్స అందించాలని , అధికారులు వచ్చి వివరాలు తెలుసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. .కౌలురైతు అప్పులన్నింటినీ ఒక సారి మాఫీచేయాలని , ఆత్మహత్య కు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నామని తెలిపారు.



కౌలురైతు కోటేశ్వరరావును పరామర్శిస్తున్న రాధాకృష్ణ, గోపాలరావు

యువజనోత్సవాల్లో వర్సిటీకి ఆరు పతకాలు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆల్ ఇండియా యూనివర్సిటీ (ఏఐయూ) నిర్వహించే అంతర విశ్వవిద్యాలయాల 38వ సౌత్‌జోన్ యువజన ఉత్సవాలలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఆరు పతకాలు సాధించిందని యువజన ఉత్సవాల కోఆర్డినేటర్ ఆచార్య ఎస్. మురళీమోహన్ తెలిపారు. ఈనెల 26 నుంచి 30వ తేదీ వరకు చెన్నైలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో జరిగిన ఈ యువజనోత్సవాలలో 24 విశ్వవిద్యాలయాలు పాల్గొన్నాయి. వీటిల్లో 6 పతకాలను వర్శిటీ సాధించినట్లు వివరించారు. వాటిల్లో స్పాట్ ఫోటోగ్రఫీలో రెండవ స్థానం, మెహందీలో మూడవ స్థానం, మైమ్‌లో మూడవ స్థానం, ఇన్‌స్టాలేషన్లో, కార్టూనింగ్‌లో, కొలీజ్‌లో మూడో స్థానం పొందినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వర్సిటీకి పతకాలు సాధించిన విద్యార్థి కళాకారులను ఇన్చార్జి వీసి ఆచార్య కే. గంగాధర రావు, ఇన్చార్జి రెక్టర్ ఆచార్య కే. రత్నషీలామణి, ఇన్చార్జి రిజిస్ట్రార్ ఆచార్య జి .సింహాచలం తదితరులు అభినందించారు.



చిప్స్ కాలేజీలో ముగిసిన వాలీబాల్ పోటీలు

ప్రజాశక్తి-గుంటూరు

చిప్స్ ఫార్మసీ కాలేజిలో నిర్వహించిన నాగార్జునా యూనివర్సిటీ ఉమెన్స్ వాలీబాల్ టోర్నమెంట్ సోమవారం ముగిసింది. ఈ అంతర కళాశాలల పోటీలకు నాగార్జునా యూనివర్సిటీ పరిధిలోని మొత్తం పది టీములు పాల్గొన్నాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.విద్యాధర తెలిపారు. ముగింపు వేడుకల్లో కళాశాల ప్రెసిడెంట్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, సెక్రెటరీ సి.ఎన్.శ్రీనివాస్, కోశాధికారి రాయపాటి గోపాలకృష్ణ, సంయుక్త కార్యదర్శి చుక్కపల్లి రమేష్, గోపీచంద్, వి.కుప్పుస్వామి పాల్గొని విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ పోటీల్లో తెనాలి జెఎంజె కాలేజి మొదటి స్థానం, బాపట్ల ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజి రెండో స్థానం, యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజి మూడో స్థానంలో నిలిచాయి.



విజేతలకు బహుమతులు అందచేస్తున్న డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ తదితరులు

సైబర్ సెక్యూరిటీపై ఆర్‌విఆర్‌లో సెమినార్

ప్రజాశక్తి-గుంటూరు

సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరికీ పూర్తి అవగాహన అవసరం అని ఏపి హైకోర్టు న్యాయవాది అనుపమ దార్ల అన్నారు. సాంకేతిక యుగంలో ప్రతి వ్యక్తి సాధారణ జీవితంలో ఇంటర్నెట్ వాడకం ఒక భాగమైందని, వ్యక్తిగత సమాచారాన్ని గోప్యంగా ఉంచుకోవడం ద్వారానే సైబర్ నేరాల నుండి రక్షణ పొందవచ్చని తెలిపారు. ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజీలో సోమవారం 'నావిగేటింగ్ ది డిజిటల్ వరల్డ్ , ఎసెన్షియల్ టిప్స్ ఫర్ సైబర్ సెక్యూరిటీ అండ్ ఆన్లైన్ సేఫ్టీ' అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. అనుపమ మాట్లాడుతూ సైబర్ నేరాలకు గల కారణాలను, సైబర్ చట్టాలపై అవగాహన కల్పించారు. సెల్‌ఫోన్‌లో అప్లికేషన్లు డౌన్‌లోడ్ ప్రక్రియలో మన పూర్తి వ్యక్తిగత సమాచారాన్ని ఇవ్వడం జరుగుగుతుందని, ఆన్‌లైన్ ద్వారా మనం శోధించే సమాచారా నికి అనుగుణం మన అవసరాలను సైబర్ నేరగాళ్లు గ్రహించి, ప్రభుత్వ పథకాలు, ఉద్యోగాల నియామకం, క్రెడిట్ కార్డులు తదితర వాటిపై ఆశపెడుతూ నేరాలకు పాల్పడటమే కాకుండా పోలీస్ వేషధారణలతో డిజిటల్ అరెస్టులు అని భయభ్రాంతులకు గురి చేస్తూ డబ్బును వసూలు చేయడం జరుగుతుందన్నారు. ఇటువంటి సమస్యలు ఎదురైనప్పుడు 1930కి ఫోన్ చేసి సైబర్‌క్రైమ్ పోలీసులకు ఒక గంటలోపు సమాచారం అందించగలిగితే బాధితునికి జరిగిన ఆర్థిక నష్టాలను రక్షించుకోవడానికి వీలు ఉంటుందని చెప్పారు. విద్యార్థులు సైబర్ నేరాలకు గల కారణాలను సామాన్య ప్రజలకు తెలుపుతూ, తమ నిత్య కార్యక్రమాలను, బావవ్యక్తీకరణను సోషల్ మీడియా ద్వారా పంచుకోవడాన్ని పూర్తిగా నియంత్రించుకోవడం మంచిదని కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, డైరెక్టర్లు డాక్టర్ కె.రవీంద్ర, డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు, అవేరా ఎలక్ట్రిక్ స్కూటర్స్ కోఫౌండర్ చాందినిచందన, డాక్టర్ సుదీప్తివర్ధన్, డాక్టర్ స్వర్ణశ్రీ పాల్గొన్నారు.



అడ్వకేట్ అనుపమకు జ్ఞాపిక అందచేస్తున్న కళాశాల ప్రిన్సిపాల్

రూ.78 కోట్లకు పెరిగిన ఏలూరి బ్యాంక్ వ్యాపారం

ప్రజాశక్తి-గుంటూరు : ఏలూరి బ్యాంక్ బ్రాడీపేట శాఖ ఖాతాదారుల సమావేశం సోమవారం ముఖ్య శాఖాధికారి ఎన్.సీతారామాంజనేయులు అధ్యక్షతన బ్యాంకు ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు అందిస్తున్న వివిధ రకాల సేవల గురించి ఖాతాదారులు కొనియాడారు. బ్యాంక్ వ్యాపారం రూ.64 కోట్ల నుండి రూ.78 కోట్లకు పెరిగినట్లు సీతారామాంజనేయులు వెల్లడించారు. బ్యాంక్ సిఇఒ పి.వెంకటప్రసాద్ మాట్లాడుతూ బ్యాంక్ విశిష్టతను, బ్యాంకు సేవల గురించి తెలియజేశారు. బ్యాంకు చీఫ్ మేనేజర్ పి.వి.శర్మ ఖాతాదారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. సమావేశంలో పిగ్మి డిపాజిట్లను ప్రారంభించాలని ఓ కష్టమర్ కోరారు.